జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 28, ఆగస్టు 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 1,72,131

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారధ్యంలో





బోడపూడి సుబ్బారావు (BSR)

సారధ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 28, ఆగస్టు 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## మర్యాదపూర్వక కలయిక

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నర్సరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలు, గురజాల శాసన సభ్యుడు యరపతినేని శ్రీనివాసరావుతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసిన శాసన మండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి.



# వై'కామ' పార్టీ.. పెద్దలకు మాత్రమే!

A

- జిందాలకు .. జిందాబాదక్కో
- 'జిందా'.. జింతాక్క.. 'జిందా'.. జింతాక్క.త
- బీదల పార్టీనా.. బిందాస్ పార్టీనా?
- శృతిమించుతున్న జగనేయుల శృంగారకాండ
- 'వైసీపీ డర్టీ పిక్చర్' సూపర్‌హిట్
- ముంబయి టు బెజవాడ సాక్షిగా వైకామ ఖా'కీచకం'
- సకల శాఖామంత్రి డైరక్షన్.. ఐపిఎస్‌ల ఓవర్ యాక్షన్
- పలగాని లాడ్జిలో హీరోయిన్‌ను పెట్టి ఖాకీల కాపలా
- జడ్జికి మెయిల్ పెట్టి జిందాలకు ఝలక్ ఇచ్చిన హీరోయిన్
- సలహాదారే సూత్రధారి.. కుక్కల పాత్రధారేనా?
- అడ్డం తిరిగిన 'వైకామ'కుల కథ
- పోలీసులా? బ్రోకర్లా అంటూ నెటిజన్ల ఫైర్

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఇది సిగ్గే సిగ్గుపడే కథ. శృంగారకాండలో కూడా కనిపించని ఖా'కీచకం'. పోర్న్ స్టార్లు కూడా ఈర్ష్యపడే

మిగతా.. 2లో

- రూ. 10 వేలు వేతనం పొందే అర్చకులకు ఇకపై రూ. 15 వేలు
- ధూప దీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంపు
- నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ.3 వేలు భృతి
- నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.25 వేలు ఉండేలా చర్యలు
- దేవాలయ ఆస్తుల పరిరక్షణకు కమిటీ ఏర్పాటు
- దేవాలయాల్లో ఆధ్యాత్మిక వెల్లివిరవాలి...అపచారాలకు చోటు ఉండకూడదు
- బలవంతపు మత మార్పిడులు ఆగాలి. అన్యమతస్థులు రాకూడదు
- భక్తుల మనోభావాలకు, ఆగమశాస్త్ర నిబంధనలకు అత్యంత ప్రాధాన్యం
- టెంపుల్ టూరిజం ప్రమోషన్ కోసం మూడు శాఖల మంత్రులతో కమిటీ
- దేవాలయాల ట్రస్ట్ బోర్డులలో అదనంగా మరో ఇద్దరికి అవకాశం
- దేవాలయాల్లో పరిశుభ్రత, ప్రసాదంలో నాణ్యత, ప్రశాంత వాతావరణం కనిపించేలా చర్యలు
- దేవాదాయ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



# అర్చకుల వేతనం పెంపు

**అమరావతి,మహానాడు:**

రాష్ట్రంలోని దేవాలయాల్లో ఆధ్యాత్మిక వెల్లివిరవాలని, అపచారాలకు చోటు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. భక్తులు ప్రశాంతత కోసం, తమ బాధలు దేవుడితో చెప్పుకోవడం కోసం గుళ్లకు వస్తారని...అలాంటి వారికి మంచి దర్శనం, చక్కటి వాతారణం కల్పించాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. దేవాలయాల్లో పరిశుభ్రత, ప్రసాదంలో నాణ్యత, ప్రశాంత వాతావరణం కనిపించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏ కుటుంబమైనా పుణ్యక్షేత్రానికి వస్తే ఒకటి రెండు రోజులు అక్కడ ఉండే వాతావరణం కల్పించాలని అన్నారు.

దేవాదాయ శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇకపై ఎక్కడా బలవంతపు మత మార్పిడులు ఉండకూడదని... ఆ దిశగా దేవాదాయ శాఖ కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. పటిష్టమైన చర్యల ద్వారా బలవంతపు మత మార్పిడులను అడ్డుకోవచ్చని అన్నారు. అదే విధంగా దేవాలయాల్లో అన్యమతస్థులు ఉండకూడదని చెప్పారు.

ఏ మతంలో అయినా భక్తుల మనోభావాల ముఖ్యమని సిఎం అన్నారు. భక్తుల మనోభావాలకు, ఆగమశాస్త్ర నిబంధనలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేలా దేవాదాయ శాఖ అధికారులు పనిచేయాలని సిఎం సూచించారు. సులభతర దర్శనం, దేవాలయాల్లో పరిశుభ్రత, నాణ్యమైన సేవలు, బస చేయడానికి

మిగతా.. 2లో


- విజయవాడతో పాటు గుంటూరుపై దృష్టి
- గుంటూరు కార్పొరేషన్ పరిధిలో 39 గ్రామాలు, 8 మండలాలు
- రద్దు అవనున్న రూరల్ మండలం
- సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

# ఏపీలో జంట నగరాలు!

**అమరావతి, మహానాడు:**

నవ్యాంధ్ర రాజధానిలో గుంటూరు – విజయవాడ జంట నగరాలుగా అభివృద్ధి చేయడానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. ఇప్పటికే స్మార్ట్ సిటీ పథకంలో ఈ రెండు నగరాలకు కేంద్రం రూ. 2 వేల కోట్లు మంజూరు చేసింది.

మిగతా.. 2లో



# అల్లు అర్జున్ తానేదో పుడింగిలాగా ఫీలవుతున్నాడు

- ఆయనకు అంత సినిమా లేదు
- అర్జున్ అభిమానులంతా చిరు అభిమానులే
- అల్లు అర్జున్ ప్రచారానికి వస్తే ఎంత.. రాకపోతే ఎంత?
- అర్జున్ ప్రచారానికి వెళ్లిన ఒక్క చోట కూడా గెలవలేదు
- అర్జున్ తన స్థాయి మరచి మాట్లాడుతున్నారు
- అల్లు అర్జున్‌పై సంచలన వ్యాఖ్యలు చేసిన తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, మహానాడు:** నాకు కేవలం మెగా ఫ్యాన్స్ ఉన్నారని మాత్రమే తెలుసు తప్ప అల్లు అర్జున్‌కు ప్రత్యేకంగా ఫ్యాన్స్ ఉన్నారని తెలియదు. తనకు ఫ్యాన్స్ ఉన్నారని అల్లు అర్జున్ ఊహించుకుంటున్నాడు. అల్లు అర్జున్ తన స్థాయి మరచి మాట్లాడుతున్నారు.

మిగతా.. 11లో



# జగన్ విదేశీ పర్యటనకు కోర్టు అనుమతి

**విజయవాడ, మహానాడు:**

అక్రమాస్తుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ సీఎం జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. సెప్టెంబర్ 3 నుంచి 25 వరకు కుమార్తె పుట్టినరోజు కోసం యూకే వెళ్లేందుకు ఆయన కోర్టు అనుమతి కోరారు. కాగా, పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు, మొబైల్ నంబర్, మెయిల్ వివరాలు కోర్టుకు, సీబీఐకి ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.



**భూముల కబ్జా.. కబ్జా.. కబ్జా!**

6లో



**నన్ను ఇబ్బంది పెట్టిన వాళ్లకు వడ్డీతో సహా చెల్లిస్తా..**

10లో




**2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ**

11లో



**సీజనల్ వ్యాధులు, విష జ్వరాలపై నిపుణుల కమిటీ ఏర్పాటు**

11లో

# వైద్యురాలి ఘటనపై విద్యార్థుల ఆగ్రహం!

- బెంగాల్‌లో భారీ ర్యాలీ
- విరిగిన బారికేడ్లు
- నలుగురు విద్యార్థుల అరెస్టు
- ప్రభుత్వం తీరుపై బీజేపీ నిరసన



**కోల్‌కతా, మహానాడు:** పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మమతాబెనర్జీ రాజీనామా చేయాలంటూ విద్యార్థి సంఘం 'పశ్చిమబంగా ఛాత్ర సమాజ్ మంగళవారం నిరసన చేపట్టింది. 'నబన్నా హావ్ నుంచి విద్యార్థులు ర్యాలీని ప్రారంభించారు. అయితే, వీరిని పోలీసులు అడ్డుకోవడంతో హావాలోని సంతర్గాచి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

మిగతా.. 2లో



# విద్యార్థినుల అస్వస్థతపై ఉప ముఖ్యమంత్రి పవన్ ఆరా!

- మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్‌కు ఆదేశం

**ఏలేశ్వరం, మహానాడు:**

కాకినాడ జిల్లా ఏలేశ్వరంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకులంలో 30 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు.

మిగతా.. 2లో

# సెప్టెంబర్ 17 నుంచి ప్రజా పాలన

- పది రోజుల పాటు కార్యక్రమం
- రేషన్ కార్డులు, హెల్త్ కార్డులే ఎజెండా
- అధికారుల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మహానాడు:**

సెప్టెంబర్ 17 నుంచి పది రోజుల పాటు రాష్ట్రమంతటా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేసేందుకు ఈసారి ప్రజాపాలన కార్యక్రమం చేపడుతామని చెప్పారు.

ఇకపై రేషన్ కార్డులు, హెల్త్ కార్డులకు లింక్ ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేస్తామని సీఎం చెప్పారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబం నుంచి అందుకు అవసరమైన వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రమంతటా అన్ని గ్రామాలు, వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమానికి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజ నర్సింహతో కలిసి

మిగతా.. 2లో

# సెప్టెంబర్ 17 నుంచి ప్రజా పాలన

(మొదటిపేజీ తరువాయి..)

అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తూ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

హెల్త్ డిజిటల్ కార్డుల జారీకి ఎలాంటి పద్ధతి అనుసరించాలి... ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ను నమోదు చేసేందుకు ఏయే వైద్య పరీక్షలు చేయాలి.. గ్రామాల్లోనే హెల్త్ చెకప్ శిబిరాలు ఏర్పాటు చేయాలా... రాష్ట్రంలో ఉన్న లాబోరేటరీల సాయం తీసుకోవాలా...? వెంటనే పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

హెల్త్ డిజిటల్ కార్డుకు సంబంధించి ఫ్రాన్స్ ఉత్తమమైన విధానం అనుసరిస్తున్నారని ఇటీవల విదేశీ పర్యటనలో తనను కలిసిన ప్రతినిధులు చెప్పారని, అక్కడ అనుసరించే విధానాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు, సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని సీఎం అన్నారు.

### ఆరోగ్యంతో చెలగాటమాడితే సస్పెండ్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధులు రాకముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రే ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని సీఎం ఆదేశించారు. పని చేయని ఉద్యోగులను, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలని సీఎం హెచ్చరించారు.

జీహెచ్ఎంసీ పరిధిలోని అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ



అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారంతో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.

అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, పలు గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు.

డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

# వై'కామ' పార్టీ... పెద్దలకు మాత్రమే!

(మొదటిపేజీ తరువాయి..)

నటన. ఒకరికి మంచిన మరొకరి 'శృంగార'నైషధం. రసిక శిఖామణుల ఉన్మాద చేష్టలకు, శృంగారమే కళ్లుమూసుకునేంత 'మదపుకాండ'లో ఎన్నో అంకమో తెలియని ఎపిసోడ్. రావణాసురుడి మాదిరిగా.. సినిమా తారను ముంబయి నుంచి చెరబట్టి బెజవాడలో దాచిన రావణకాండ. ఇదంతా దేశంలోని ఓ అగ్రస్థాయి పారిశ్రామికవేత్త కళ్లలో మెరుపుల కోసం! ఆయన విసిరిన పచ్చనోట్ల 'కుక్కల' బిస్కెట్ల కోసం!! ఆ సినీతార బాహువుల్లో బందీగా ఉన్న సదరు బడా 'జిందా'బాబు ముద్దుల కొడుకుతో పెళ్లి ఆపడం కోసం!!!

ఎక్కడ ముంబయి? ఎక్కడ కృష్ణా జిల్లా? ఎందుకీ పెట్టుడు కేసు? ఎవరి కోసం? ఎందుకోసం? పోనీ ఇంత చచ్చీచెడి పోలీసుల సాయంతో, ముంబయి నుంచి ఎత్తుకొచ్చిన ఆ తార కిడ్నాప్ కథ, సక్సెయిందా అంటే అదీ లేదు. ఆమెను చెరబట్టి బలవంతంగా రాయించుకున్న ఆ కాగితానికి విలువ లేదట. ఎందుకంటే.. 'అతనికంటే ఘనురాలు ముంబయి మల్లక్క '.. ఈ కథంతా జడ్జిగారికి మెయిల్లో, చందమామ మాదిరిగా చెప్పేసిందట. తన ఫిర్యాదుపై విచారించమని రిక్వెస్టు చేసిందట.

అంటే నా కేసు రిఫర్ చేయవద్దు. విచారించండి అని ఆ తారామణి రిక్వెస్టు పెట్టడంతో, జడ్జిగారు రిఫర్ చేయలేదట. అంటే కేసు ఇంకా సజీవంగా ఉన్నట్లే. వార్నీ... మళ్లీ మరో ట్విస్టు. కలసి వెరసి ఇదో వైసీపీ డర్టీపిక్చర్-పార్టు-5 ఎపిసోడ్. తెలుగు టీవీ జీడిపాకం సీరియళ్లు కూడా సిగ్గుపడేంత వై'కామ' పార్టీ నిర్మిస్తున్న శృంగారసీరియల్ ఇది.

మళయాళం-తమిళ డబ్బింగ్ బూతు సినిమాల టైటిల్ కింద.. పెద్దలకు మాత్రమే అని చిన్న హెచ్చరిక ఉంటుంది. ఇప్పుడు వైకామ పార్టీది అదే సినిమా కథ. వివరాల్లోకి వెళితే.. ముంబయి సినిమా భామను బెజవాడకు ఎత్తుకొచ్చి, ఆమెపై కృష్ణాజిల్లాలో కేసు పెట్టి, జైలుకు పంపించి, నేను ఈ పెళ్లి చేసుకోనని రాతపూర్వకంగా రాయించుకున్న వైనం వెనుక పెద్ద కథే నడించిదని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఈ కథకు ప్రధాన సూత్రధారి నాటి సకలశాఖ మంత్రి అయితే.. ముగ్గురు ఐపిఎస్ అధికారులు పాత్రధారులుగా తేలింది.

అప్పట్లో విజయవాడ సీపీగా ఉంటూ, మీడియాను హెచ్చరిస్తూ ప్రకటనలు జారీ చేయడంతోపాటు, జగన్‌కు వీరభక్తుడిగా పేరొందిన ఐపిఎస్ మార్గదర్శకంలో కథ నడిచిందంటున్నారు. నిజానికి సకల శాఖ మంత్రి, అప్పటి నిఘా దళపతికి దీనిసంగతి చూడమని ఆదేశించగా.. ఆయన సీపీని ముంబయి భామ సంగతి తేల్చమని ఆదేశాలిచ్చారని.. నాటి డిసీపీ, అడిషినల్ డీసీ, మరికొందరు ఖాకీలు దానిని అమలుచేశారన్నది ఇప్పుడు పోలీసు వర్గాల్లో వినిపిస్తున్న కథనం.

నిజానికి జరిగిందేమిటంటే.. 'జింద'గీ గురించి బాగా తెలిసి, దేశంలోనే పేరున్న ఓ పారిశ్రామికవేత్త కొడుకు చిన్న 'జిందా'- ముంబయి భామ ఇద్దరూ చాలాకాలం నుంచి పీకల్లోతు ప్రేమలో మునిగిపోయారట. సదరు బిగ్‌షాట్‌కు చెందిన కంపెనీలతో అప్పట్లో జగనన్న సర్కారు చాలా ఒప్పందాలు చేసుకుంది. నెల్లూరులో బోలెడంత భూమి కట్టబెట్టింది. విశాఖ మన్యంలో లేటరైట్ కూడా ధారాదత్తం చేసేందుకు ప్రయత్నించింది. స్టీలు, మైనింగ్ రంగంలో అందెవేసిన సదరు బిగ్‌షాట్ 'జిందా'కు, హటాత్తుగా కొడుకు రూపంలో బోలెడంత కష్టం వచ్చిపడింది.

చిన్న 'జిందా'తో ప్రేమాయణం కొనసాగిస్తున్న ముంబయి భామ, తనను పెళ్లిచేసుకోమని అడిగిందట. ఆ విషయం తెలిసిన పెద్ద 'జిందా' అగ్గిరాముడయ్యారు. దానితో భయపడిన చిన్న 'జిందా' పెళ్లికి నో చెప్పాడు. ఆ తర్వాత ఏమైందో ఏమో..చిన్న 'జిందా' తనపై అత్యాచారం చేశాడంటూ, ఆ భామ ముంబయి పోలీసుస్టేషన్‌లో కేసు పెట్టింది. దీనితో బిగ్ షాట్ అయిన పెద్ద 'జిందా' కలవరపడ్డాడు. ఈ వ్యవహారం మీడియాలో వస్తే ఎక్కడ తన వ్యాపార సామ్రాజ్యం, పరువుపోతుందోనని తెగ కలవపడ్డారు.

ఈలోగా జగన్‌తో భేటీ అయేందుకు బెజవాడ వచ్చిన బిగ్‌షాట్ పెద్ద 'జిందా'.. తన కొడుకు కష్టాన్ని జగనన్నకు మొరపెట్టుకున్నారట. అన్నీ విన్న జగనన్న.. ఓస్ ఇంతేనా అదెంతపనంటూ.. సకల శాఖ మంత్రికి కేసు అప్పగించారట. దానితో పెద్ద 'జిందా'కు అభయమిచ్చిన సకల శాఖమంత్రి, ఈ వ్యవహారాన్ని డీల్ చేయమని నిఘా బాసుకు పురమాయించారట. ఆయన జగనన్న వీరవిధేయుడైన నాటి కమిషనర్‌కు కేసు అప్పగించి, ముంబయి భామ సంగతి తేల్చేయమని ఆదేశించారట. దానిని సుగ్రీవాజ్ఞలా పాటించిన సదరు కమిషనర్.. తన మాట వినే మరికొందరు పోలీసులను పిలిచి, వారిని ముంబయికి పంపించారు.

అంతకుముందు.. ఈ 'కుక్కల' పంచాయితీని అప్పటి జడ్పీ చైర్మన్ కొడుకు భుజం మీద తుపాకీ పెట్టి, ముంబయి భామను పేల్చే వ్యూహానికి తెరలేపారు. అదేమిటంటే...సదరు ముంబయి భామ తనను బ్లాక్‌మెయిల్ చేసిందంటూ కృష్ణాజిల్లాలోని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిజానికి సదరు 'కుక్కల', ముంబయి భామపై అంతకుముందు ఒక ఫంక్షన్‌లో మనసుపడ్డారట. దానితో తెలివైన ఆ భామ 'కుక్కల' జేబును బాగానే కోసిందట. ఈ 'కుక్క'ను పట్టుకుని ఐపిఎస్ బుర్రలు భారీ స్కెచ్ వే శారట.

దానిని పట్టుకుని..లీగల్‌గా ఎవరో ఒకరు ఫిర్యాదు చేయాలి కాబట్టి, కుక్కల ఫిర్యాదును అడ్డం పెట్టుకుని, బెజవాడ పోలీసులు ముంబయిలో కాలుపెట్టారు. అక్కడే ఆమెను అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచి బెజవాడకు తీసుకువచ్చారు. బిగ్‌షాట్ 'బిందా' కొడుకుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, పెళ్లి చేసుకోనని ఒత్తిడి చేయనంటూ బలవంతంగా రాయించుకున్నారట. దానికోసం ఆమెను ఒక గవర్నమెంటు గెస్టుహౌస్‌లోనే ఉంచారట.

అక్కడ ఆమెను నానా చిత్రహింసలకు గురిచేశారట. దానితో పోలీసుల ఒత్తిళ్లకు లొంగి, సంతకం చేసిందిట. తర్వాత జైలుకు పంపించిన పోలీసులు బెయిల్‌పై బయటకు వచ్చిన ముంబయి భామను విడిచిపెట్టలేదట. ఆమెను ఇబ్రహీంపట్నంలో రోడ్డు పక్కనే ఉండే పలగాని లాడ్జిలో ఉంచారట.

ఎందుకంటే.. ఆమె బిగ్‌షాట్ 'జిందా'పై పెట్టిన రేప్ కేసు ముంబయి కోర్టులో విచారణకు వస్తుంది కాబట్టి. ఫిర్యాదుదారైన ఆమె ఆ సమయంలో అక్కడ లేనందున, జడ్జి ఆ కేసును రిఫర్ చేసే అవకాశం ఉంది. అదే జరిగితే కేసు నీరుగారినట్లే. ఆ రకంగా.. ఒకవేళ బిగ్‌షాటయి పెద్ద 'జిందా' పేరు రేప్ కేసు బయటకొచ్చినా.. ఫలానా హీరోయిన్‌కు బ్లాక్‌మెయిల్ చేసే ప్రవృత్తి ఉందని, అందుకే ఆమెను ఆంధ్రాలో అరెస్టు చేశారన్న కారణం చూపి, తాను పులుకడిగిన ముత్యం మాదిరి బయటపడాలన్నది పెద్ద 'జిందా' అసలు వ్యూహం.

అయితే తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు.. ముంబయి భామ ఈ వ్యవహారంలో చాలా తెలివిగా వ్యవహరించడం పెద్ద 'జిందా'కు, ఆమెను ఎత్తుకొచ్చిన ఆంధ్రాపోలీసుల కష్టానికి ప్రతిఫలం దక్కకుండా పోయేందుకు కారణమయింది. అదెలాగంటే.. పోలీసుల పహారాలో ఉన్న ముంబయి భామ.. తన పరిస్థితి వివరిస్తూ ముంబయి కోర్టు జడ్జికి ఈ మెయిల్ పెట్టిందట. మీరు కేసును రిఫర్ చేయవద్దు. కేసు విచారించండి అని మెయిల్ పెట్టిందట. దానితో ఆమె బిగ్‌షాట్ అయిన చిన్న 'జిందా' మీద పెట్టిన రేప్ కేసు ఇంకా సజీవంగా ఉన్నట్టయింది.

దానితో పాపం.. సకల శాఖమంత్రి, కమిషనర్, పోలీసుల కష్టం బూడిదలో పోసిన పన్నీరయింది. అయితే.. ఈ కేసులో సకలశాఖమంత్రి కష్టానికి భారీ స్థాయిలోనే ముట్టినట్లు ప్రచారం జరుగుతోంది.

ఇదిలాఉండగా.. ముంబయి భామను పోలీసులు ఎత్తుకొచ్చిన వైనం మీడియాలో గబ్బువడంతో, సోషల్‌మీడియా సైనికులు పోలీసులపై కామెంట్లతో రెచ్చిపోతున్నారు. 'మీరు పోలీసులా? బ్రోకర్లా?'.. మీది బీదల పార్టీనా బిందాస్ పార్టీనా?.. ఇలాంటి బ్రోకరు పనులుచేసేందుకేనా మిమ్మల్ని జనం సొమ్ముతో పందెం కోళ్ల మాదిరి మేపుతోంది?.. సకల శాఖమంత్రి చెబితే ఎవరినంటే వారిని ఎత్తుకొస్తారా?.. వైకామ పార్టీ అంతా రావణాసురుల మయమయింది.. జగనన్నా మీ పార్టీలో ఇంకా ఎంతమంది శృంగారపురుషులున్నారు?.. మేం ఈ కిరాతకాలు ఇంకా ఎన్ని వినాలి?.. జిప్పులు తీసి చూపించిన మృగాళ్లే మీకు నాయకులా? ఇంతకంటే పార్టీని వై'కామ'గా మార్చేయండి. దరిద్రం వదిలిపోతుంది.. ఈ సిగ్గుమాలిన తనానికి సిగ్గుపడకుండా మళ్లీ ఎదురుదాడా?.. జగనన్నా ఓ పనిచేయండి. మా పార్టీ పెద్దలకు మాత్రమే అని బోర్డు పెట్టండి.. అంటూ అంబటి, అవంతి, గోరంట్ల మాధవ్, విజయసాయిరెడ్డి, అనంతబాబు ఫొటోలు పెట్టి మరీ నిప్పులు చెరుగుతున్నారు.

ఈలోగా తెరపైకి వచ్చిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య.. అసలు ఈ కథలో అప్పటి సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పాత్రేమిటో తేల్చాలని, ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని గళమెత్తారు.

అయితే 'అమాయకుడైన' సజ్జల రామకృష్ణారెడ్డి మాత్రం.. అసలు తనకు ఈ గత్తరతో సంబంధం లేదని, తనపేరును గబ్బు పట్టించిన మీడియాపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 28, ఆగస్టు 2024



# వైద్యురాలి ఘటనపై విద్యార్థుల ఆగ్రహం!

(మొదటిపేజీ తరువాయి..)

ర్యాలీలో పాల్గొన్న ఆందోళనకారులు బారికేడ్లను బద్దలు కొట్టేందుకు ప్రయత్నించారు. కొన్నింటిని లాగి పడేశారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు వీరిపై బాష్పవాయువు ప్రయోగించారు. లాఠీఛార్జ్ చేసి గాల్లోకి కాల్పులు జరిపారు. ప్రస్తుతం అక్కడ ఉద్రిక్తతలు కొనసాగు తున్నాయి. ఈ ర్యాలీ నేపథ్యంలో సీఎం మమతా బెనర్జీ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆందోళన నిర్వహించేందుకు అనుమతి కోరుతూ ఎలాంటి అభ్యర్థన రాలేదని పోలీసులు తెలిపారు.

### నలుగురు విద్యార్థుల అరెస్టు

ర్యాలీ జరిగే సమయంలో హింసకు పాల్పడేందుకు కుట్ర పన్నారని ఆరోపిస్తూ నలుగురు విద్యార్థులను అరెస్టు చేశారు. ఆ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ విద్యార్థులు అర్ధరాత్రి సమయంలో అదృశ్యమయ్యారని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) నేత సువేందు అధికారి ఆరోపించారు. విద్యార్థులు మిస్ అయ్యారంటూ కొందరు రాజకీయ నేతలు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారని బెంగాల్ పోలీసులు ఎక్స్ వేదికగా స్పందించారు. ఎవరూ అదృశ్యం కాలేదన్నది నిజమని తెలిపారు. దీనికి సువేందు బదులిస్తూ.. 'ఆ విద్యార్థుల కుటుంబాలు హైకోర్టును ఆశ్రయించాయి. మమతా పోలీస్.. కోర్టులో కలుద్దాం' అని పోస్టు పెట్టారు.

ఈ ఆందోళన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కోల్‌కతా పోలీసు విభాగం ఆరు వేలమందిని మోహరించింది. అలాగే ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 26 జిల్లాల కలెక్టర్లు బాధ్యతలు అప్పగించింది. హేస్టింగ్స్‌ని ఫోర్ట్ విలియం గేట్లకు సివిక్ వాలంటీర్లు గ్రీజ్ పూసిన దృశ్యాలు మీడియాలో వెలుగులోకి వచ్చాయి. నిరసనకారుల్ని అడ్డుకునేందుకు అధికారులు ఈ విధంగా చేశారు.

ఈ ర్యాలీ నేపథ్యంలో ప్రజాజీవితానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. నబన్నా (సచివాలయం) ర్యాలీ బీజేపీ - ఆర్ఎస్ఎస్ ప్రేరేపితమని వామపక్ష నాయకురాలు బృందాకారత్ తీవ్ర విమర్శలు చేశారు.

# విద్యార్థినుల అస్వస్థతపై ఉప ముఖ్యమంత్రి పవన్ ఆరా!

(మొదటిపేజీ తరువాయి..)

విద్యార్థినులు మంగళవారం ఉదయం నుంచి కడుపు నొప్పి, విరేచనాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం తెలియగానే కాకినాడ కలెక్టర్‌తో ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలందించే ఏర్పాట్లు చేయాలని, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని ఆదేశించారు. వీరికి చికిత్స నిమిత్తం ఏలేశ్వరం ఆసుపత్రికి స్పెషలిస్టులను పంపించాలన్నారు. గురుకులంలో విద్యార్థినులకు అందించిన ఆహారం, అక్కడి మంచినీటికి పరీక్షలు చేయించాలని స్పష్టం చేశారు.

# ఏపీలో జంట నగరాలు!

(మొదటిపేజీ తరువాయి..)

హైదరాబాద్ కు దీటుగా జంట నగరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. గుంటూరు సమీపంలోని కొన్ని గ్రామాలు, మండలాలను కలిపి గ్రేటర్ గుంటూరు గా అవతరించబోతుంది. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

గ్రేటర్ గుంటూరులో కలిసే మండలంలోని గ్రామాలివి.

మేడికొండూరు: పేరేచర్ల, డోకిపర్రు, ఫిరంగిపురం: అమీనాబాద్, చేబ్రోలు: నారాకోడూరు, గొడవర్రు, గుండవరం, ప్రత్తిపాడు: చిన్న కొండ్రుపాడు, యనమదల, ఈదుల పాలెం, తాడికొండ: లాం, కంతేరు, దామరపల్లి, గరికపాడు, పొన్నెకల్లు, వట్టిచెరుకూరు: పుల్లడిగుంట, కొర్నెపాడు, వింజనంపాడు, కుర్నూతల, పెద్దకాకాని: రామచంద్రపాలెం, నంబూరు, అగతవరప్పాడు, గోళ్లమూడి, కొప్పురావూరు, పెద్దకాకాని, వెలిగండ్ల, వెంకట కృష్ణాపురం, గుంటూరు: చిన్న పలకలూరు, మల్లవరం, గొర్లవారిపాలెం, జొన్నలగడ్డ, చల్లావారిపాలెం, తురకపాలెం, తోకావారిపాలెం, లాల్ పురం, వెంగళాయపాలెం, దాసుపాలెం, ఓబులు నాయుడుపాలెం.

గుంటూరు గ్రామం మున్సిపాలిటీగా ఏర్పడి 150 ఏళ్లు అవుతోంది. ఉత్సవాలకు సిద్ధమవుతున్న తరుణంలో గ్రేటర్ గుంటూరుగా రూపాంతరం చెందనున్నది. ఈ మేరకు గుంటూరు కార్పొరేషన్‌లో ఎనిమిది మండలాల పరిధిలోని 39 గ్రామాలు విలీనం అవ్వనున్నాయి. గుంటూరు రూరల్ మండలం పూర్తిగా కనుమరుగవనున్నది. ఆయా పంచాయతీల్లో స్థానిక ప్రజాప్రతినిధుల పదవి కాలం పూర్తి అయిన తర్వాత వాటిని నగరపాలక సంస్థలో కలుపుతారు.

# అర్చకుల వేతనం పెంపు

(మొదటిపేజీ తరువాయి..)

అనువైన కాటేజ్ లు, గదులు ఉండాలని అన్నారు. భక్తుల జేబులు ఖాళీ చేసే విధంగా కాకుండా, భక్తులు ఇష్టంగా అక్కడ గడిపే పరిస్థితి కల్పించాలని అన్నారు.

టెంపుల్ టూరిజంకు మన దగ్గర అనేక అవకాశాలు ఉన్నాయని...వాటిని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలతో రావాలని సిఎం కోరారు. రిలీజియస్ టూరిజం ప్రమోషన్ కోసం దేవాదాయశాఖ, అటవీ శాఖ, పర్యాటక శాఖల మంత్రులతో కమిటీ ఏర్పాటు కు నిర్ణయం తీసుకున్నారు. దేవాలయాల ట్రస్ట్ బోర్డుల్లో అదనంగా మరో ఇద్దరికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. రూ. 20 కోట్లు కంటే ఎక్కువ ఆదాయం ఉంటే 15 మంది బోర్డు సభ్యులుగా ఉంటారు. దీన్ని 17కు పెంచనున్నారు. ఇలా అన్ని ట్రస్ట్ బోర్డులలో ఇద్దరు చొప్పున అదనంగా సభ్యులను సంఖ్యను పెంచనున్నారు.


ట్రస్ట్ బోర్డులో ఒక బ్రాహ్మణుడు, ఒక నాయీ బ్రాహ్మణుడు తప్పకుండా ఉండేలా చూస్తామని చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఆ మేరకు సభ్యుల సంఖ్యను పెంచి వారికి అవకాశం కల్పించనున్నారు. అదేవిధంగా రూ. 10 వేలు వేతనం పొందే అర్చకులకు ఇకపై రూ. 15 వేలు ఇవ్వనున్నారు. ఈ నిర్ణయం ద్వారా 1683 మంది లబ్ధి పొందనున్నారు. దీని వల్ల ప్రభుత్వం పై ఏటా రూ. 10 కోట్ల భారం పడుతుంది. అదేవిధంగా దూపదీప నైవేద్యాలకు దేవాలయాలకు ఇచ్చే మొత్తం రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచుతూ సిఎం నిర్ణయం తీసుకున్నారు.

దీనివల్ల ఏడాదికి రూ. 32 కోట్ల అదనపు భారం పడుతుంది. వేద విద్య చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న వారికి నెలకు రూ.3 వేలు భృతి ఇవ్వాలని సిఎం సూచించారు. నాయీ బ్రాహ్మణులకు కనీసం వేతనం రూ. 25 వేలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ చేసుకున్న రోజును దేవాదాయ శాఖపరంగా గుర్తించి నిర్వహించేందుకు సిఎం నిర్ణయం తీసుకున్నారు. ఆర్యవైశ్య సంఘాల కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ పరంగా అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

సి జి ఎఫ్ క్రింద, శ్రీవాణి ట్రస్ట్ నిధుల ద్వారా గత ప్రభుత్వం కొన్ని పనుల ప్రతిపాదించింది అయితే అందులో కొన్ని పట్టాలెక్కగా...కొన్ని పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికే మొదలైన పనులను పూర్తి చెయ్యాలని సిఎం సూచించారు. ఇదే సందర్భంలో ప్రారంభం కాని పనులను నిలిపివేసి మరో సారి వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. సిజిఎఫ్ క్రింద 243 పనులు ప్రారంభం కాలేదు.

అలాగే టిటిడి శ్రీవాణి ట్రస్ట్ కింద వివిధ ప్రాంతాల్లో తలపెట్టిన 1797 దేవాలయాల పనులు ప్రారంభం కాలేదు. వీటిని నిలిపివేయాలని సీఎం ఆదేశించారు. శ్రీవాణి ట్రస్ట్ కింద చేపట్టే దేవాలయాలు, ఇతర నిర్మాణాల పై చర్చించి...అవసరం అయితే వాటికి కేటాయించే నిధులు పెంచి పనులు ప్రారంభిద్దాం అని ముఖ్యమంత్రి సూచించారు. గతంలో పల్లెల్లో, వాడల్లో శ్రీవాణి ఆలయ నిర్మాణం ట్రస్ట్



ద్వారా రూ. 10 లక్షలు ఇచ్చేవారు. వీటితో ఆలయాల నిర్మాణాలు సాధ్యం కావడం లేదని అధికారులు వివరించారు.

దీంతో ఈ మొత్తాన్ని పెంచడానికి, రెట్టింపు చేసి ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిఎం సూచించారు. ప్రతి గ్రామంలో, ప్రతి వాడలో దేవాలయం ఉండేలా చూడాలన్నారు. అదే సమయంలో శ్రీవారి నిధులు ఖర్చుకు జవాబుదారీగా కూడా ఉండాలని సిఎం అన్నారు. దేవాలయ ఆస్తుల పరిరక్షణకు కమిటీల ఏర్పాటు చేయాలని కూడా సమీక్షలో సిఎం అధికారులకు ఆదేశించారు.


గోదావరీ, కృష్ణా నదీ హారతులు మళ్లీ నిర్వహించాలని సిఎం సూచించారు. ప్రతి దేవాలయంలో ఆన్ లైన్ విధానం అమలు చేయాలని, అన్ని సర్వీసులు ఆన్ లైన్ ద్వారా అందాలని సీఎం అన్నారు. గుడికి వచ్చే భక్తులు దర్శనం చేసుకుని వెళ్లడమే కాకుండా ప్రత్యేక పూజలు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని అన్నారు. అవసరం అయితే ప్రైవేటు సెక్టార్ భాగస్వామ్యంతో హోటళ్ల నిర్మాణం చేపట్టి భక్తులకు వసతులు కల్పించాలని సీఎం అన్నారు.

ధనికులే కాకుండా సామాన్య, మధ్య తరగతి ప్రజలు కూడా బస చేసే పరిస్థితి ఉండాలని సీఎం అన్నారు. దేవాలయాలకు విరాళాలు ఇచ్చిన వారిని ప్రోత్సహించండి... వారి పేర్లు ప్రకటించండి అని అధికారులకు సూచించారు. గతంలో దేవాలయాల్లో జరిగిన పలు ఘటనలపై లోతుగా విచారణ జరపాలని అన్నారు. రానున్న రోజుల్లో దేవాలయాల్లో స్పష్టమైన మార్పు కనిపించాలని సిఎం అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

3
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 28, ఆగస్టు 2024

## ఫేక్ ప్రచారాలే
# వైసీపీ సిద్ధాంతం!

- 11 సీట్లకే పరిమితమైనా తీరు మార్చుకోని జగన్
- అబద్ధాల సాక్షిలో రోత రాతలు, విష ప్రచారాలు
- టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి మండిపాటు



**మంగళగిరి, మహానాడు:**

ప్రస్తుతం వైసీపీ పరిస్థితి ఎలా ఉందంటే ఎన్నికల ముందు వై నాట్ 175 అంటూ ప్రగల్భాలు పలికి 11 సీట్లకు పరిమితమై ఏం చేయాలో దిక్కు తోచక ఫేక్ ప్రచారాలకు పరిమితమైంది.. మీ ఫేక్ ప్రచారాలు మీ కొంపలు ముంచినా కుక్క తోక వంకర చందాన జగన్ రెడ్డి బుద్ధి మారలేదు. పొద్దున్న లేచిన దగ్గరి నుంచి ఫేక్ ప్రచారమే పనిగా పెట్టుకున్నారని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఎంపీ బైరెడ్డి శబరి మండిపడ్డారు. ఈ మేరకు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అన్న క్యాంటీన్లపై విషం కక్కుతున్నారు... మేము అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకముందే పేదవాళ్ల ఆకలి తీర్చాలన్న సదుద్దేశంతో అన్న క్యాంటీన్ల ఓపెన్ చేస్తే వాటిపై కూడా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానాన్ని తెలంగాణకి అప్పగించామని, ఇంకా రివ్యూ దశలోనే ఉన్న అమ్మకు వందనంపై కూడా ఫేక్ ప్రచారాలు... భారతి రెడ్డి గారు... మీ సాక్షి పత్రికలోని సత్యమేవ జయతే అనే క్యాప్షన్ ను అసత్యమేవ జయతేగా మార్చుకుంటే బాగుంటుందేమో... 28వ తేదీన క్యాబినెట్ మీటింగ్ ఉంటుందని 16 వ తేదీనే సర్క్యులర్ జారీ చేసాం. కానీ ఎటువంటి ఆధారాలు లేకుండా క్యాబినెట్ మీటింగ్ కావాలనే వాయిదా వేశారంటూ లోకేష్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గడిచిన ఐదేళ్ల పాలనను గాలికొదిలేసి ఫేక్ ప్రచారాలతో పార్ట్ టైం రాజకీయ నాయకుడిగా మీరు వెలగబెట్టిన కార్యాలను ప్రజలు ఛీకొట్టి 11 సీట్లిచ్చారు. ఇప్పుడు కూడా అదే పంథాని కొనసాగిస్తూ నిజమయిన వార్తలను పక్కన పెట్టి టీడీపీ కార్యకర్తలపైనా, నాయకుల పైనా, లోకేష్ పై, చంద్రబాబు నాయుడుపై ఫేక్ వార్తలు, ఫేక్ ప్రచారాలు కొనసాగిస్తే ఈ సారి 11 సీట్లు కాదు కదా పార్టీనే మూసేసుకుని పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

### జగన్ రెడ్డివి శవ రాజకీయాలు

ప్రజలు మీ ఫేక్ ప్రచారాలను గమనిస్తున్నారు... తెలుసుకుంటున్నారు కాబట్టే నంద్యాల, కర్నూలు లాంటి చోట్ల కూడా వైసీపీకి ఎదురు దెబ్బ తగిలింది. నంద్యాలలో వైసీపీ కార్యకర్తలు గొడవపడి హత్య జరిగితే అది టీడీపీ వాళ్ళే చేయించారంటూ ప్రెస్ మీట్లు పెడుతున్నారు. జగన్మోహన రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో ఎన్ని హత్యలు జరిగాయి. ఏ రోజయిన బయటికొచ్చారా. ఎంత మంది వైసీపీ కార్యకర్తలను ఆదుకున్నారు. ఎంతమంది కార్యకర్తలను పరామర్శించారు. హత్యలు చేసిన వారినే తన పక్కన పెట్టుకుని జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతల గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్న సంగతి వాళ్ళకి అర్థం కావటం లేదు.

### రాయలసీమ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా ?

కేంద్ర బడ్జెట్ లో రాయలసీమకు రైల్వేస్, ఇండస్ట్రియల్ హబ్ ల ఏర్పాటుకు నిధులు కేటాయించారు. జగన్మోహన్ రెడ్డి కూడా అదే రాయలసీమ వ్యక్తే కదా మరి జగన్ రెడ్డి పరిపాలనలో రాయలసీమ అభివృద్ధికి ఏం చేశారు. ఒక్క పరిశ్రమనైనా రప్పించారా రాయలసీమలోని నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగమయినా ఇప్పించారా అని అడుగుతున్నాను. రాయలసీమ అభివృద్ధి గురించి ఆలోచించే వ్యక్తి ఎవరయినా ఉన్నారా అంటే అది ఒక్క చంద్రబాబు నాయుడు మాత్రమే. గతంలో టీడీపీ హయాంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులు జగన్ మోహన్ రెడ్డి తెలివితక్కువ తనం, అసమర్థత వల్ల మధ్యలో ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చంద్రబాబు నాయుడు ఢిల్లీలో కూడా చెప్పిన మాట అత్యంత ప్రాధాన్యతగా ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలని.. రానున్న ఐదేళ్లలో ఈ ప్రాజెక్టులను ఖచ్చితంగా పూర్తి చేస్తాం.



## ఆ 5 మెడికల్ కాలేజీలకు అనుమతులు తీసుకురండి

- మాజీ సీఎం జగన్

**విజయవాడ, మహానాడు:**

పాడేరు, మార్కాపురం, ఆదోని, పులివెందుల, మదనపల్లె మెడికల్ కాలేజీలకు కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని సీఎం చంద్రబాబును మాజీ సీఎం వైఎస్ జగన్ కోరారు. ఈ కళాశాలలు అందుబాటులోకి వస్తే 750 మంది పేద విద్యార్థులకు సీట్లు లభిస్తాయని ఎక్స్‌లో తెలిపారు. 'మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయొద్దు. ఇలాంటి విధానాలను ఇప్పటికైనా మానుకోండి. కేంద్రం మెడలు వంచి వాటికి అనుమతి తీసుకురావాలి' అని ఆయన పేర్కొన్నారు.

## యూట్యూబ్ ప్రీమియం ప్లాన్ల ధరలు పెంపు?

**న్యూఢిల్లీ,మహానాడు:**

ఇండియాలో యూట్యూబ్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ల ధరలు పెంచింది. ప్రతి సంవత్సరం యూట్యూబ్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ల ధరలు పెంచడం లేదా తగ్గించడం చేస్తోంది. అయితే, ఈసారి యూ ట్యూబ్‌లో యాడ్ ఫ్రీ కంటెంట్ కావాలనుకునే




వారికి ధరల మోత మోగుతుంది. ఇటీవల టారిఫ్ చార్జీలు కూడా పెరిగాయి. ఇప్పుడు యూట్యూబ్ సబ్‌స్క్రిప్షన్ ప్రీమియం ప్లాన్స్ దీంతో యూజర్లపై అధిక భారం పడనుంది. యూట్యూబ్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ కోసం కొత్త ధరలు ఇప్పటికే అమలులోకి వచ్చాయి. ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ యూట్యూబ్ మ్యూజిక్ యాక్సెస్ అన్‌లాక్ అవుతుంది. యూట్యూబ్ సపోర్ట్‌కు వెళ్లి ప్రస్తుతం ఉన్న యూట్యూబ్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ల ఛార్జీలు చూడవచ్చు.

## ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరం

- గన్నవరం జడ్పీ హై స్కూల్ ప్లే గ్రౌండ్ నందు ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం
- ప్రారంభించిన మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం,మహానాడు:**

శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరమని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, గన్నవరం నియోజకవర్గం యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మంగళవారం గన్నవరం జడ్పీ హైస్కూల్ ప్లే గ్రౌండ్ నందు రూ.7 లక్షల ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ఎంపీ బాల శౌరి, గన్నవరం ఎమ్మెల్యే ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిమ్ లో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించిన వారు.. కాసేపు వ్యాయామం చేస్తూ ఉల్లాసంగా గడిపారు.ఈ సందర్భంగా ఎంపీ బాల శౌరి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు నిత్యజీవితంలో వ్యాయామాన్ని ఓ భాగం చేసుకోవాలని సూచించారు.ప్రజా ఆరోగ్యం కోసమే నేడు ఈ ఓపెన్ జిమ్ ను ప్రారంభించటం జరిగిందని అన్నారు .

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. మచిలీపట్నం ఎంపీ బాల శౌరి ఓపెన్ జిమ్‌కు నిధులు కేటాయించటం పట్ల ధన్యవాదాలు వ్యక్తం చేశారు. ఎంపీ తన పరిధిలోని 7 నియోజక వర్గాల్లో గన్నవరం నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం కల్పించాలని కోరాననీ దానికి ఎంపీ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళగిరి టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్ డేలో తాను పాల్గొంటే ప్రజల నుండి 250కి పైగా అర్జీలు వచ్చాయని, వాటిలో 80 శాతంకు పైగా భూ సమస్యల మీదనే ఫిర్యాదులు అందాయని అన్నారు.

తన గన్నవరం నియోజకవర్గం కు సంబంధించి కూడా భూ కబ్జాలపై 10కి పైగా ఫిర్యాదులు అందాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఎమ్మార్వోలు , ఆర్డీవోలు తమ స్థాయికి మించి తప్పులు చేసి రెవిన్యూ వ్యవస్థ ను నాశనం చేశారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో అన్ని వ్యవస్థలను ప్రక్షాళన చేస్తామని, గన్నవరం రూపు రేఖలను మార్చుతానని పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు, టీడీపీ మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, నాయకులు దొంతు చిన్న, మండవ లక్ష్మి, పొట్లూరి బసవరావు, కాట్రగడ్డ అరుణకుమారి, జెడ్పీటీసీ ఏలిజాబేత్ రాణి, గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య, వాకర్స్ సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



- ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిన వైఎస్ఆర్‌సీపీ ప్రతినిధుల బృందం

# ఎన్నికల ఫలితాలపై అనుమానాలు బలపడుతున్నాయి...

**అమరావతి, మహానాడు:**

ఎన్నికల ఫలితాలపై మాకు ఉన్న అనుమానాలు రోజు రోజుకూ బలపడుతున్నాయి.. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఈసీపై ఉంది... పోలింగ్ రోజు గణాంకాలకు కౌంటింగ్ రోజు గణాంకాలకు తేడా ఎందుకు, ఈసీ స్పష్టత ఇవ్వాలి.. ఈవీఎంల బ్యాటరీ చార్జింగ్ స్టేటస్‌పై అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత ఈసీపై ఉంది... ఈవీఎంల పనితీరుపై దేశవ్యాప్తంగా సందేహాలు వెల్లువెత్తుతున్నాయి.... 175 నియోజకవర్గాల నుంచి ఫామ్ 20 డేటా ఈసీ ఇప్పటికీ ఎందుకు తెప్పించడం లేదు అని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్‌ను వైఎస్ఆర్‌సీపీ ప్రతినిధుల బృందం ప్రశ్నించింది. ఈ మేరకు బృందం మంగళవారం ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి వినతిపత్రం అందించింది. అనంతరం మీడియాతో మాట్లాడింది.

బృందంలో ఉన్న మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ... ఎన్నికల ఫలితాలపై మేం షాక్‌కు గురయ్యాం.. కానీ ప్రజల తీర్పును అంగీకరించకతప్పదు, ప్రజాస్వామ్య పరిరక్షణపై భారతదేశంలోని అనేక సంస్థలు ఈ ఎన్నికల నిర్వహణపై కొన్ని అనుమానాలు వ్యక్తం చేశాయి. ఓట్ ఫర్ డెమక్రసీ సంస్థ కూడా ఇదే విధంగా స్పందించింది. దీంతో మా అనుమానాలు బలపడ్డాయి. ఈ అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత ఈసీపై ఉంది. ఇది రాజ్యాంగబద్ధమైన సంస్థ, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత వారిపై ఉంది. ఎన్నికల పోలింగ్ సాయంత్రం ఆరు గంటలకు పూర్తయింది. ఈలోపు ఆ ప్రాంగణంలోకి ప్రవేశించేవారికి ఓటు వేసే అవకాశం ఉంది.. కానీ పోలింగ్ తర్వాత ఈసీ కొన్ని గణాంకాలు ప్రకటించింది...

ఆరుగంటల తర్వాత మాకు అందిన సమాచారం ప్రకారం 68.12 శాతం పోలింగ్ నమోదయిందన్నారు... ఆ తర్వాత అదే రోజు రాత్రి 11.45 గంటల ప్రాంతంలో మరో ప్రకటన చేశారు... 76.5 శాతం పోలింగ్ జరిగిందన్నారు.. ఆ తర్వాత ఫైనల్‌గా 80.66 శాతం ప్రకటించారు. ఆ తర్వాత కౌంటింగ్ రోజు చూస్తే 82 శాతం పైచిలుకుగా చెప్పారు. దీనిపై అనుమానాలు ఉన్నాయి. కౌంటింగ్ రోజు గణాంకాలు పోలింగ్ రోజు గణాంకాల మధ్య తేడా ఎందుకు వచ్చింది, ఎన్నికలు జరిగినప్పుడు ఇంత శాతం తేడా ఎందుకు వచ్చింది, ఈసీని అనేక సందర్భాల్లో అడిగినా స్పందించడంలేదు... దీనిపై మరోసారి ఇప్పుడు ఈసీని కలిశాం. అంతేకాక ఈ రోజు వరకు కూడా ఏ నియోజకవర్గంలో ఎన్ని ఓట్లు పోలయ్యాయి? ఏఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయనేది తెలియాలి? ఫామ్ 20 ప్రకారం ఏ పార్టీకి ఏ నియోజకవర్గంలో ఎన్ని ఓట్లు పోలయ్యాయి అనేది ప్రకటించాలి. ఈ రోజుకు కూడా ఆ లెక్కలు ప్రకటించకపోవడం అసాధారణమైన చర్య. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు సక్రమంగా జరగకపోతే చాలా ప్రమాదం.. రోజు రోజుకూ అనుమానాలు పెరుగుతున్నాయి..

ఈసీ వెంటనే స్పందించాలి. విజయనగరం పార్లమెంట్‌కు సంబంధించి మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, గజపతినగరంలో మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ఇద్దరూ ఈవీఎంల బ్యాటరీలపై అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిపై పెద్ద తతంగం చేశారు. బ్యాటరీలు ఎందుకు చార్జింగ్ పెరిగాయని ప్రశ్నిస్తే సమాధానం లేదు. ఈవీఎంలు ట్యాంపరింగ్ చేసే అవకాశం ఉందని చంద్రబాబు ముందు చెప్పారు. దీనిపై నానాయాగీ చేశారు.. ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లకు మ్యాచ్ అవ్వాలి కానీ అవడం లేదు. దీనిపై ప్రశ్నిస్తున్న వారి అనుమానాలు తీర్చాల్సిన బాధ్యత ఈసీపై ఉంది. దీనిపై రాతపూర్వకంగా మేం ఫిర్యాదు చేశాం. ఈవీఎంలు భద్రపరిచిన చోట తాళాలు అధికారుల దగ్గర లేకపోవడం విడ్డూరంగా ఉంది. ఈసీ అథారిటీ మీద అనుమానాలు వస్తున్నాయి.

### ఈసీ పనితీరుపై అనేక అనుమానాలు..

మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. ఎన్నికల వ్యవస్థ, ఈసీ పనితీరుపై అనేక అనుమానాలు వస్తున్నాయి. ఎన్నికల శాతాన్ని పెంచుకుంటూ పోయారు. 175 నియోజకవర్గాల నుంచి ఫామ్ 20 తెప్పించుకోవాలి. కానీ ఈ రోజుకూ ఈసీ డేటా తెప్పించలేదు. దీనిపై అనేక సంస్థలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి, ఈసీని త్వరితగతిన జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పాం. ప్రజాస్వామ్యం అపహాస్యం కాకుండా మీరు స్పందించాలని చెప్పాం. వైఎస్ఆర్‌సీపీ ప్రతినిధుల బృందంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, వైఎస్ఆర్‌సీపీ నేత ఎ.నారాయణమూర్తి, తదితరులు ఉన్నారు.






## రూ. 10 కోట్ల విలువైన తిరుపతి వెంకన్న భూముల కబ్జా!

- బీజేపీ 'వారధి'కి అందిన ఫిర్యాదు

**విజయవాడ, మహానాడు:**

దాదాపు రూ. 10 కోట్ల విలువైన తిరుపతి వెంకన్న స్వామి భూములు కబ్జాకు గురయ్యాయని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) 'వారధి'కి మంగళవారం ఫిర్యాదు అందింది. వారిధిలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డికి నాగులాపురానికి చెందిన జె.శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. ఆ వివరాలివి. నాగలాపురం మండలం, నాగలాపురం గ్రామంలో టీటీడీ భూమి రెండు ఎకరాలను కొందరు కబ్జా చేశారు. 969/బి45లో 50.40 సెంట్లు లో 2 ఎకరాల టీటీడీ భూమిని కొంతమంది రెవెన్యూ డిపార్టుమెంటులో మాజీ వీఆర్వోలు, మాజీ వైసీపీ ఎంపీటీసీ, కొంత మంది స్థానికులు కబ్జా చేసి చేశారు.

నాగలాపురం టౌన్‌లో బజార్ వీధిలో 7-60 పక్కన 12 కి 200 అడుగుల పొడవు దారిని కబ్జా చేసి ఉన్నారు. దీనిని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేసి రిటైర్ అయిన చింతల మునిరత్నం, అతని కుమారుడు చింతల కృష్ణ నకిలీ పత్రం సృష్టించి కబ్జా చేశారు. దాంతో పాటు మా భూమిని కబ్జా చేశారు. మా బావిని పుడ్చేయడంతో అప్పటి కలెక్టర్ భరత్ గుప్తాకు అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేశాం. అయినా ఫలితం లేకపోయింది.

ఆ తరువాత వచ్చిన కలెక్టర్ వెంకట రమణ రెడ్డికి, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీకి పక్క ఆధారాలతో మళ్ళీ ఫిర్యాదు చేశాం. అయినా పట్టించుకోకుండా వైసీపీ నాయకులు చెప్పినట్టు నడుకున్నారు. మేం హైకోర్టు నుంచి ఆర్డర్ తెచుకున్న కూడా పట్టించుకోలేదు. అలాగే పొడవు దారి గురించి కూడా హై కోర్టులో కేసు వేశాం. ఆ ఆర్డర్‌ను కూడా ఎవరూ పట్టించుకోలేదు. అలాగే, హైవేలో గ్రామానికి కేటాయించిన 40 సెంట్లు చిన్నపిల్లల శ్మశానాన్ని కబ్జా చేసిన వారి మీద, వీరికి సహకరించిన అధికారుల మీద వారి పైన కూడా పైన క్రిమినల్ కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాకా వెంకట సత్యనారాయణ, వారధి కో ఆర్డినేటర్ కిలారు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

**సత్యసాయి జిల్లా పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మని కలిసి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీములు రద్దు చేయాలని వినతి పత్రం అందజేసిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఉపాధ్యాయులు**



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 28, ఆగస్టు 2024

## కమ్యూనిస్టుల మాట పేదలకు వ్యతిరేకం!

● **బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి**

విజయవాడ, మహానాడు:
రాను రాను కమ్యూనిష్టులు సిద్ధాంతం వారి ఆలోచన తీసికట్టుగా మారుతున్నట్టు కనిపిస్తోంది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు మంగళవారం కూటమి పార్టీలు ప్రజా సమస్యలు వినడం, ఫిర్యాదులు స్వీకరించడం, పరిష్కరిస్తుండడంపై విమర్శలు చూస్తే అర్థమైపోతుందోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.

పార్టీ కార్యాలయాల్లో విజ్ఞాపనలు తీసుకోవడం ఆపేయాలని.. ప్రభుత్వ కార్యాలయాల్లోనే తీసుకోవాలని ఆయన అంటున్నారు. తెలిసి అంటున్నారో పేద ప్రజల్ని తక్కువ అంచనా వేసి ఈ వ్యాఖ్యలు చేశారో కానీ కూటమి పార్టీ కార్యాలయాల్లో ..ఆయా పార్టీల నేతలకు అందుబాటులో ఉంటుంది పేదల కోసం, ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యానికి గురైన ప్రజల కోసం.. అన్న విషయాన్ని ఆయన తెలుసుకోవాలన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

సాధారణ ప్రజలకు గ్రీవెన్స్ వ్యవస్థ కూటమి ప్రభుత్వంలో సమర్థంగా పనిచేస్తుందన్న విషయం మీకు తెలియదా? కావాలని మర్చిపోయారా? ఈ మధ్య మీ కమ్యూనిష్టు పార్టీలు కూటమి ముఖ్యమంత్రిని కలిసి అభినందనలు తెలిపిన విషయం మీరే మరిచి పోవడం ఆశ్చర్యం కలుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో వేధింపులకు గురైన మూడు పార్టీల కార్యకర్తలు తమ బాధల్ని చెప్పుకోవడానికి పార్టీ కార్యాలయాలకు వస్తున్నారు. మా పార్టీ కార్యకర్తలు రావద్దని మీరు భావిస్తున్నారా? వారి బాధలు విని పరిష్కరించడం మా పార్టీల యంత్రాంగం బాధ్యత కాదా?

మీ పార్టీ ప్రభుత్వాలు అరాచకంగా రాజ్యమేలిన త్రిపుర, బెంగాల్‌లలో ఏం చేశారో ప్రజలకు తెలియదని ఈ వ్యాఖ్యలు చేస్తున్నారా ? పార్టీ అంటే ప్రభుత్వం.. ప్రభుత్వం అంటే పార్టీ అన్నట్టుగా చైనాను ఆదర్శంగా చేసుకుని దశాబ్దాలుగా త్రిపుర, బెంగాల్‌లను భ్రష్టుపట్టించింది మీరే కదా? నేటికి మీకు అధికారం ఉన్న కేరళలో మీరు ఈ రకంగా ఫిర్యాదులు తీసుకోవడం




లేదా ? అని విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు.

విమర్శలు చేసే ముందూ.. కాస్తముందూ వెనుకా చూసుకోండి. ప్రజల పట్ల బాధ్యతగా ఉండండి. పేదలకు న్యాయం జరిగి అంశంలో వారికి వ్యతిరేకంగా ఇచ్చిన ప్రకటనపైన పేద ప్రజలకు క్షమాపణలు చెప్పండని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావుని హితవు పలికారు.

## మందుల కొరత ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

● **మాజీ మంత్రి హరీష్ రావు విమర్శ**

హైదరాబాద్, మహానాడు:
ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కు అయిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి కాంగ్రెస్ పాలనలో దిక్కులేకుండా పోయింది... నిత్యం



వేలాదిమందికి వైద్యసేవలు అందించే ఆసుపత్రి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది... ఆసుపత్రిలో మందుల కొరత కారణంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. మందులు లేవని చేతులెత్తేయడంతో చేసేది లేక రోగులు ప్రైవేటు ఫార్మసీలకు వెళ్తున్నారు... డబ్బులు చెల్లించి మందులు కొనుగోలు చేస్తూ ఆర్థిక భారాన్ని మోస్తున్నారు.... మూడు నెలల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు. ఒక్క ఎంజీఎం ఆసుపత్రే కాదు దాదాపు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు నిండుకున్నాయి. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం మూడు నెలలకు సరిపడా మందులు బఫర్ స్టాక్‌గా పెట్టుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు విస్మరిస్తున్నది? ప్రైవేటు మెడికల్ షాపులకు లాభం చేకూర్చేందుకే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల సరఫరా నిలివేస్తున్నట్లా? ప్రభుత్వ ఆసుపత్రుల ఆవరణలో ప్రైవేటు ఫార్మసీలను ఎందుకు కొనసాగిస్తున్నట్లు? ఆసుపత్రులకు మందులు సరఫరా చేయాల్సిన టిఎస్ఎంఎస్ఐడీసీ ఏం చేస్తున్నట్లు? కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రభుత్వ ఆసుపత్రులకు శాపంగా మారుతున్నది.. బీఆర్ఎస్ పాలనలో ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వ ఆసుపత్రులు కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆగ్రహానికి గురవుతున్నాయి. ఇప్పటికైనా స్పందించి అన్ని రకాల మందులు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులపై ఆర్థిక భారం పడకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## కవితకు బెయిల్.. నైతిక విజయం

● **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

హైదరాబాద్, మహానాడు:
మద్యం పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనిపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. ఆధారాల్లేని కేసులో ఐదు నెలలు జైలులో ఉంచడం బాధాకరమని, సుప్రీం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు బెయిలు మంజూరు చేయడాన్ని రెండు రాజకీయ పార్టీల ఒప్పందంగా పేర్కొనడం కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం అని, ఈ వ్యాఖ్యలు కోర్టు ధిక్కరణ కిందకే వస్తాయని అన్నారు. కవిత కేసులో న్యాయవాది వృత్తిపరంగా వ్యవహరించారన్న విషయం గుర్తుంచుకోవాలని అన్నారు.

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు బయటపడి, తెలంగాణ కాంగ్రెస్ నేతలకు దానితో సంబంధం ఉందని తెలుస్తున్నా, కోట్ల రూపాయలు అక్రమంగా అనుమానాస్పద



ఖాతాల్లోకి మళ్ళాయని ఆరోపణలు వస్తున్నా, ఇప్పటి వరకు ఈడీ చర్యలు తీసుకోక పోవడంతోనే ఏ పార్టీ ఏ పార్టీతో కలిసి పనిచేస్తుందో అర్థమవుతున్నదని విమర్శించారు.

## కవిత... కడిగిన ముత్యం

● **ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

న్యూఢిల్లీ, మహానాడు:
ఢిల్లీ లిక్కర్ పాలసీతో ఏ మాత్రం సంబంధం లేకున్నా కవితపై ఈడీ అక్రమంగా కేసు బనాయించి 168 రోజులు అన్యాయంగా జైల్లో వేయించడం తీవ్ర బాధాకరమని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. లిక్కర్ పాలసీతో ఆమెకు ఎటువంటి ప్రమేయం లేదని, ఇందుకు సంబంధించి ఆమె వద్ద నుంచి ఎలాంటి పత్రాలు, ఆధారాలు లభించలేదని, కేసులో దమ్ము లేదని అన్యాయంగా, అక్రమంగా బనాయించారని తాము మొదటి



నుంచి కూడా చెబుతున్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.

కవితకు బెయిల్ మంజూరైన సందర్భంగా మంగళవారం ఎంపీ వద్దిరాజు సుప్రీంకోర్టు వద్ద మీడియాతో మాట్లాడారు. సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో బెయిల్ మంజూరు చేసి ఊరట కల్పించడం సంతోషకరమన్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్న కవితను ఇతర సామాన్య ఖైదీల మాదిరిగా చూడడం పట్ల న్యాయస్థానం కూడా తప్పుబట్టిందన్నారు. ఈ కేసులో కవిత కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తారని ఆయన స్పష్టం చేశారు. కవితకు బెయిల్ మంజూరు కావడం పట్ల తెలంగాణ ప్రజలు, మహిళా మణులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇందుకు మొదటి సహకరించిన న్యాయవాదులు, ప్రెస్ అండ్ మీడియా, పార్టీ ప్రముఖులకు ఎంపీ వద్దిరాజు ధన్యవాదాలు తెలిపారు.

## తగ్గిన బంగారం, వెండి ధరలు

ముంబాయి,మహానాడు:
బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి శుభవార్త. ఇటీవల పెరిగిన బంగారం, వెండి ధరలు మంగళవారం తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఉదయం ఏడు గంటల నాటికి 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.80 తగ్గి రూ. 67,090కు చేరుకుంది. ఇదే సమయంలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 73,180కి చేరింది.



ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 73,030కి చేరుకోగా, 22 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములకు రూ. 66,940 స్థాయిలో ఉంది. మరోవైపు వెండి ధర కిలోకు స్వల్పంగా 100 రూపాయలు తగ్గింది. దీంతో ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.87,800కు చేరింది. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో ఉన్న బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి..

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు**

**(24 క్యారెట్లు, 22 క్యారెట్లు, 10 గ్రాములకు)**

ఢిల్లీలో రూ. 73,180, రూ. 67,090, హైదరాబాద్‌లో రూ.73,030, రూ.66,940, విజయవాడలో రూ.73,030, రూ. 66,940, ముంబైలో రూ.73,180, రూ.67,090, వడోదరలో రూ. 73,080, రూ.66,940, కేరళలో రూ. 73,030, రూ.66,940, చెన్నైలో రూ.73,030, రూ. 66,940, కోల్‌కతాలో రూ.73,030, రూ.66,940, బెంగళూరులో రూ.73,030, రూ.66,940

**దేశంలో ప్రధాన ప్రాంతాల్లో వెండి ధరలు (కేజీకి)**

ఢిల్లీలో రూ.87,800, హైదరాబాద్‌లో రూ.92,800, విజయవాడలో రూ.92,800, కోల్‌కతాలో రూ.87,800, ముంబైలో రూ.87,800, బెంగళూరులో రూ.84,300, కేరళలో రూ.92,800, చెన్నైలో రూ. 92,800, పూణేలో రూ. 87,800,

*(గమనిక: పైన పేర్కొన్న బంగారం ధరలు సూచికగా మాత్రమే ఉంటాయి. వీటిలో జీఎస్‌టీ, టీసీఎస్ వంటి ఇతర ఛార్జీలను కలిగి ఉండవు)*

## కులం మీద దాడి!

టీడీపి మీద అయిష్టత..!
వ్యతిరేకత..!
ఆ పార్టీని ఏమీ పీకలేక కులం పేరుతో దాడి చేస్తున్నారు.
తెలుగుదేశం పార్టీ..!
అన్నగారి అభిమానులు..!
కాంగ్రెస్ వ్యతిరేకులు తో నిండి ఉండేది..!
కమ్మవారు అన్ని పార్టీల్లో ఉన్నట్టే టీడీపి లోనూ ఉన్నారు.
అసలు కమ్మకులం మద్దతు కాంగ్రెస్ కే ఎక్కువ..!

ఉభయగోదావరి..కృష్ణా..గుంటూరు జిల్లాల్లో ఆ సామాజిక వర్గ ప్రభావం ఉంటుందనుకుంటే...!

ఆ జిల్లాల్లో మొదట నుండి కాంగ్రెస్‌ని నడిపించింది ఎవరో ఒకసారి గుర్తుచేసుకోవాలి.

తూర్పు గోదావరి జిల్లాలో యస్పీపీబీపి పట్టాభిరామారావు గారు..!

రాయవరం మునసబు వుండవిల్లి సత్యనారాయణ గారు..అంతా తామే అయ్యి నడిపించేవారు.

తూగోజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా వాలిన సూర్యభాస్క్రరావు ఉండేవారు.

పశ్చిమ గోదావరిలో మాగంటి రవీంద్రనాథ్ చౌదరిగారు.. అల్లూరి బాపినీడు..అల్లూరి సర్వారాయుడు గారు..కొవ్వూరు కోడూరి వారు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పార్టీకి అన్నీ తామే అయ్యి నడిపించేవారు.

కృష్ణా జిల్లా..!
పిన్నమనేని కోటేశ్వర్రావు గారు..!

చనుమోలు వెంకట్రావు..చెన్నుపాటి విద్య..పాలడుగు వెంకట్రావు ఇలా కమ్మవారి చేతిలోనే కాంగ్రెస్ పార్టీ ఉండేది..!

గుంటూరు..ఆచార్యరంగా గారు..రాయపాటి సాంబశివ రావు గారు..చేబ్రోలు హనుమయ్యగారు..ఇంకా కమ్మ ప్రముఖులెందరో..!

వీరే కాంగ్రెస్ పార్టీ కి వెన్నెముక గా ఉండేవారు.

యస్టీఆర్..టీడీపి మీద కుల ముద్ర వేసిన రోజుల్లో కూడా వీరంతా కాంగ్రెస్ పార్టీ వెనుకే ఉన్నారు.

విభజన అనంతరం రాష్ట్రంలోని చాలామంది కాంగ్రెస్ నాయకుల మాదిరి కొందరు టీడీపి లోకి వచ్చి ఉండవచ్చు.

అదే సమయంలో టీడీపిలో అన్ని కులాల నాయకులు.. పార్టీని నడిపించారు.

కులం గురించి గొప్ప లెక్చర్లిచ్చేవారు.. గుండెల మీద చెయ్యేసుకుని..ఆత్మ పరిశీలన చేసుకోవాలి..!

సమాజం కులాలుగా చీలి ఉంది..!




ఏ కులమూ..గొప్పకాదు..ఏదీ తక్కువ కాదు..!
ఎవరికి నోరు ఉంటే వారిదే పైచేయి..!

కులాల గురించి ఎవరైతే ఎక్కువ నీతులు మాట్లాడతారో వాళ్ళకే గోక్కున్నా కాని గుల తీరని గజ్జి ఉన్నట్టే..!

మనకు నాయకుడు ముఖ్యం..కచ్చితంగా చంద్రబాబు కులాభిమానం చూపించడని అనేక మందికి తెలుసు..!

చంద్రబాబు సామాజిక వర్గంలోని వారికి తీవ్ర అసంతృప్తి ఉన్న మాట వాస్తవం..!

పిల్లి అయినా గదిలో పెట్టి తలుపులు మూసి కొడితే మీద పడి రక్కుద్ది..!

కులం కూడెట్టదని అందరికీ తెలుసు.

ఊరికే వృషణాయాసం..అలాగని మూసుక్కూర్చున్న వారిని కూడా కెలికి కెలికి ఏమిటి ఈ సాడిజం..!

మీకెవరికైనా కులపరంగా బాధ ఉంటే..మీకు బాధ కలిగించిన వారిని నేరుగా టార్గెట్ చేయవచ్చు..!

నిలదీయవచ్చు..వారిని దూరంగా పెట్టుకోవచ్చు..!
ఈ మధ్య ప్రతీవాడు కులం గురించి మాట్లాడేవాడే..!
ఇక్కడ ఒక విషయం గమనించాలి..!
కులాభిమానం ఉందనే వాడు..దొంగ.
లేదనే వాడు దొరకని దొంగ..!

అంతే ఎవరి అవసరానికి వారు తగ్గట్టుగా వ్యవహరిస్తారు అంతే.

అయితే కొందరికి కొంత మంది మీద అకారణద్వేషం ఉంటుంది..ఈర్ష్య ఉంటుంది..అతని ఉన్నతిని చూస్తే అసూయ కలుగుతుంది..!

దానికి ఏకారణాలు ఉండాల్సిన అవసరం ఉండదు..!
వారి మానసిక స్థితి మీద ఆధారపడి ఉంటుంది..!

అతన్ని ఏమి చేయలేని నిస్సహాయత నుండి సదరు వ్యక్తికి సంబంధించిన కులమో..మతమో..లేదా ప్రాంతం గురించి నిందింటం మొదలు పెడతారు.

ఇతర కులాలను నిందించేవారు ద్వేషించేవారు.. అర్జంటుగా మానసిక వైద్యులను సంప్రదిస్తే మంచిది..!

ఈ సమాజంలో మనం మన కులంతో మాత్రమే కలిసి జీవించటం లేదు..!

ఎదుట వాడిని కులం పేరు తో ఇరిటేట్ చేసే ముందు ఆ కులానికి సంబంధించిన తన స్నేహితులు..సన్నిహితులను ఒకసారి తలుచుకుని మాట్లాడాలి..ఒకవేళ అతని వల్లే కుల జాడ్యం తనకి కలుగుతుంటే వాడిని వదిలేయాలి..!

అంతే గాని జీవితకాలంలో తనకు పరిచయం లేని..తనకు సంబంధం లేని..తనకేరకంగానూ అడ్డుకాని వారిని కులం గాటన కట్టేసి..వ్యాఖ్యానించటం..దుష్ప్రచారం చేయటం తగదు..!

అందరికీ మనోభావాలుంటాయి...

సాధారణంగా ఒక్కోవ్యక్తి మీద..ఒక్కోనాయకుడి మీద..చలనచిత్ర నటుల మీద..క్రీడాకారుల మీద..అభిమానం ఉంటుంది..!

వారిని పులి..సింహాలతో పోల్చి గొప్పకా చెప్పుకుంటారు.. అది అతిశయోక్తే...!

వాటిని రాజసం..ఠీవీ..అతిబలంకి నాయకత్వానికి సూచికగా పదప్రయోగం చేస్తారు..!

అంత మాత్రాన..అది మనకిష్టం లేనంత మాత్రాన..!

నక్కల వలె..కులగజ్జి కుక్కలవలె మెట్ల చాటున దాగిన కట్ల పాముల వలె..గింజుకోనక్కరలేదు..!

మీకు బెంజి ఇష్టం..నాకు ముంజి ఇష్టం..!
మీకు ఇడ్లీ ఇష్టం..నాకు పూరి ఇష్టం..!
నీకు మాంసం ఇష్టం..నాకు పప్పు ఇష్టం..!
అంతమాత్రాన..!

అనవసరం గా కులాల రొచ్చులోకి దిగి ఆ మురికి ని ఎదుట వాళ? మీద చల్ల వద్దు..!ఒకే భాష మాట్లాడే సమూహంలో కలతలు రేపకూడదు.

నాది నేను నా కుటుంబం..!నావాడు..మనవాడు..!

మనఊరు..మనజిల్లా..మనప్రాంతం..!మనరాష్ట్రం..మన దేశం అనే భావన ప్రతీ వాడికి ఉంటుంది..!

అలా ఉండాలి కూడా..!

అది మనుషులకే కాదు..పశుపక్ష్యాదులకు కూడా ఉంటుంది.అంతే గాని అకారణ ద్వేషం తో ఇతరుల మీద విషం చిమ్మితే..కారణం లేని కోపం చూపిస్తే..అంతిమంగా నష్టపోయేది..మొత్తం సమూహమే!

కుల వైతరణిలో చిక్కుకుని ఒడ్డుకు చేరలేక గిలగిలలాడుతున్నవారు..అందులోనే శాశ్వతంగా ఉండిపోతారు.

ఇటీవల ఒకాయన చంద్రబాబు గారి భుజం మీద తుపాకి పెట్టి కమ్మసామాజిక వర్గం మీద కక్కిన విషం చదివిన తర్వాత..విన్న తర్వాత..!

ఇంకా ఎంత మంది పిచ్చోళ్ళు మేధావుల రూపంలో బయట తిరిగేస్తున్నారో అనిపిస్తుంది.

అసలు వాస్తవం ఏమిటంటే..!

వీళ్ళందరూ ఏ సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని టీడీపి మీద బురద చల్లుతారో ఆ పార్టీ కూడా ఆ సామాజిక వర్గాన్ని ఎవర్రా మీరంతా అన్నట్టు చూస్తారు.

ఇంకా కొంచెం కఠినంగా చెప్పాలంటే అంటరాని వారిగా చూస్తారు.

అందుచేత అందువలన ఇక వేదనలు రోదనలు వద్దు..!

**- అడుసుమిల్లి శ్రీనివాసరావు**

5
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 28, ఆగస్టు 2024



# ప్రజల జీవన ప్రమాణాలు, జీవనోపాధి పెంపునకు చర్యలు చేపట్టాలి

- సెర్ప్ అధికారులను ఆదేశించిన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**అమరావతి, మహానాడు:**

ప్రజల జీవన ప్రమాణాలు, జీవనోపాధి అవకాశాల పెంపు కోసం పాటుపడుతూ మంచి ఫలితాలు సాధించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ అధికారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ పనితీరును అధికారులతో మంత్రి మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలను స్వయం ఉత్పత్తి కేంద్రాలుగా మార్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు.

నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత 100 రోజుల్లో సాధించాల్సిన ప్రగతి అందులో ఏమేరకు ఫలితాలు సాధించారు అనేదానిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖలో ప్రస్తుతం కొనసాగుతున్న పథకాల అమలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. తొంభై లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులలో యాభై ఐదు లక్షల మంది లక్ష కన్నా అదనపు ఆదాయం కలిగి ఉన్నారని, మిగిలిన ముప్పై ఐదు లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులను లక్ష కన్నా ఎక్కువ ఆదాయం సాధించేందుకు లక్పతి స్కీం కింద అభివృద్ధిలోకి తీసుకురావాలని ఆయన సూచించారు.

స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ఇప్పుడు 144 రకాల ఉత్పత్తులను 98 గ్రూపుల వారు తయారు చేస్తున్నారని వారి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి సూచించారు. రాష్ట్రస్థాయిలో పది స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను చిన్న మధ్య తరహా పరిశ్రమల స్థాయికి తీసుకెళ్లాలని, మరో వంద సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను సూక్ష్మ, చిన్న పరిశ్రమల స్థాయిలోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, సెర్ప్ సీఈఓ వీర పాండ్యన్, పలువురు సెర్ప్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సినిమా తార వ్యవహారంలో

# సజ్జల పాత్రను తేల్చాలి

- ఆ మొవ్వ నేత వ్యవహారంపై దర్యాప్తు చేయండి
- సజ్జల పాత్ర ఏంటో తెలియాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్



**మంగళగిరి, మహానాడు:**

మొవ్వ వైసీపీ నాయకుడు, ముంబాయి సినీ నటి బాగోతం కేసును దర్యాప్తు జరపాలని, ఈ కేసులో సజ్జల పాత్ర ఏంటో తెలియాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడారు.

జగన్ పరిపాలనంతా అరాచకం, అస్తవ్యస్తం. జగన్ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి, నీరుగారి పోయాయి. పోలీసు వ్యవస్థతో జగన్ చెడుగుడు ఆడుకున్నాడు. పోలీసు వ్యవస్థను జగన్ దుర్వినియోగం చేసినట్టుగా దేశ వ్యాప్తంగా ఏ ముఖ్యమంత్రి దుర్వినియోగం చేసియుండడు. మొవ్వ ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకునికి, బాలీవుడ్ సినీ నటికి మధ్య జరిగిన చీకటి బాగోతానికి ఆనాడు అన్నీ తానై సజ్జల రామకృష్ణా కథ నడిపినట్టు తెలుస్తోంది. వైసీపీ నాయకుడిని కాపాడటానికి సజ్జల చాలా తాపత్రయ పడ్డారు. ఆ నటిపై దొంగ కేసు పెట్టి, ముంబాయి నుండి విజయవాడకు తీసుకురండని పోలీసులతో సజ్జల ఆదేశించడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడంలేదు. పోలీసు కమిషనర్ రాణా అంతగా స్పందించి, చిన్న కేసులో నిందితురాలైన ఆమెను విమానంలో ముంబాయి వెళ్లి అరెస్టు చేసి తీసుకుని రావలసిన అవసరం లేదు. ఈ కేసు విచారణకు ప్రత్యేక టీం ఐపీఎస్ అధికారి విశాల్ గన్ని నేతృత్వంలో విమానంలో ఆ నటి వద్దకు వెళ్లడంలో ఏదో మతలబు దాగుంది.

మహిళలను కించపరచే కేసులో సజ్జల ఎంట్రీ ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మొవ్వలో సంఘటన జరిగితే ఇబ్రహింపట్నంలో కేసు రిజిష్టర్ చేయడం వింతగా ఉంది. ఇదంతా సజ్జల హనీ ట్రాప్ అని పలువురు పేర్కొంటున్నారు. కానిస్టేబుల్, ఏఎస్ఐతో కానిచ్చే పనిని ఫ్లైట్ లో ముంబాయి వెళ్లి, ఐఏఎస్ అధికారులు నటిని విజయవాడకు తీసుకొచ్చి విచారించాల్సిన అవసరం లేదు.

ఈ బూతు బాగోతానికి సజ్జల క్యాప్టెన్ అనే అనుమానానికి తావిస్తోంది. రాణా టాటా ఎందుకింత చొరవ తీసుకొని విమానంలో తన టీంని విజయవాడ నుంచి ముంబాయికి పంపి ప్రజా ధనాన్ని వృథా చేశారు.

ఇలా వ్యవహరించిన ఆనాటి రాష్ట్ర పోలీసులు పోలీసులా? లేక సజ్జల తాబేదారులా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మహిళా లోకాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేసిన ఈ కేసును ప్రస్తుత ప్రభుత్వం క్షుణ్ణంగా విచారించాలి. ఇంతగా దిగజారిన పోలీసు వ్యవస్థ మళ్లీ యథాస్థితికి రావాలంటే అధికారులంతా కలిసి చాలా కష్టపడాల్సివుంది. వెంటనే ఈ కేసుపై సిన్సియర్ ఆఫీసర్, సీనియర్ పోలీసు అధికారులతో సమీక్ష జరపాలి. జగన్ ప్రభుత్వ బాగోతం రాష్ట్ర ప్రజలందరికీ తెలియాలి. మొవ్వ వైసీపీ నాయకుడు, సినీ నటి ల బాగోతంలో సజ్జల రామకృష్ణా రెడ్డి పాత్ర ఏమిటో క్షుణ్ణంగా దర్యాప్తు జరగాలి. మహిళా కమిషన్ అధ్యక్షురాలు మౌనంగా ఉండడంలో అర్థంలేదు. కావున మహిళా కమిషన్ ఈ కేసు విషయంలో నోరు విప్పి మాట్లాడాలి. జగన్ పాదాల కింద నలిగిన వ్యవస్థలన్నీ తిరిగి ఊపిరి పీల్చుకొని యధార్థ స్థితికి రావాల్సివుంది. ప్రభుత్వ ధనాన్ని విమానాల ద్వారా ఖర్చు పెట్టించిన కమిషనర్ నుండి డబ్బు వసూలు చేయాలి.

చంద్రబాబు పరిపాలనలో పాత్రికేయులకు స్వేచ్ఛ ఉంది. నిజాలను నిర్భయంగా రాయవచ్చు. వైసీపీ హయాంలో జగన్ జీవో 1ను తీసుకొచ్చి విలేఖరులను ఇబ్బంది పెట్టారు. రామోజీరావునే అరెస్టు చేయబానికి సిద్ధపడ్డ వ్యక్తి జగన్. విశాల్‌గున్ని, డీసీపీ, ఏసీపీ, సీఐలు ఇంతమంది ముంబాయికి ఆ సినీ నటి కోసం వెళ్లి కాలాన్ని, ప్రజా ధనాన్ని దుర్వినియోగపరిచారు. కసబ్‌ని, బిల్ లాడెన్‌ను పట్టుకోవడానికి వెళ్లినట్లు ప్రత్యేక టీం, ప్రత్యేక విమానం దేనికి? ఒక సాధారణ సినీ నటిని పిలుచుకురావడానికి ఇంత హంగామా అవసరం లేదు. అంతర్జాతీయ క్రిమినల్స్ ను పట్టుకోవడానికి కూడా ఇంత హంగామా చేయరు.

ఒక అమాయక మహిళను తీసుకురావడానికి ఇంత మంది వెళ్లారు. వెళ్లేవారు ఆలోచించాలి. ఆదేశించిన అధికారికి, వెళ్లే అధికారికి మతి స్థిమితం లేదనిపిస్తోంది. పోలీసులు ఇది మా వ్యవస్థ కాదు సార్, ఇది జగన్మోహన్ రెడ్డి వ్యవస్థ సార్ అని చెప్పుకోవాల్సిన ఖర్మ పోలీసులకు పట్టింది. చంద్రబాబు ఇటువంటి వ్యవహారాలు చచ్చినా ఒప్పుకోరు. వైసీపీ బూతు బాగోతాలన్నీ బయటికి రావాలి. ఈ కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఏమిటో సునిశితంగా దర్యాప్తు చేయాలి.

పోలీసు కమిషనర్ పాత్ర ఏమిటో బయటికి రావాలి. ఒక మహిళను విమానంలో ముంబాయికి వెళ్లి పట్టుకొస్తే మహిళా కమిషనర్ వైసీపీ పట్ల పక్షపాతంతో వదిలేశారు. మహిళా సంఘాలు కూడా మొవ్వ వైసీపీ నాయకుడి బాగోతం గురించి అడగాలి. సజ్జల పాత్రపై కూడా ప్రశ్నించాలి. మహిళా సంఘాలు అడగాలి. సినీ నటి ఫిర్యాదు చేయాలి, మొవ్వకు చెందిన వైసీపీ నాయకుడిని అరెస్టు చేయాలి. ఇలా చేయాల్సింది పోయి కథ అడ్డం తిరిగింది.

ఈ కేసును విచారణకు ఆదేశించాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరుతున్నానని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు.

# సీఎం భద్రతకు అదనపు చర్యలు అవసరం

- సర్కారే ప్రత్యేక హెలికాప్టర్ కొనుగోలు చేయాలి
- ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు

**ఉండి, మహానాడు:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భద్రత కోసం అదనపు చర్యలు తీసుకోవాలని ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు కోరారు. రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలు ముఖ్యమంత్రి పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సురక్షితంగా ఉంటేనే, రాష్ట్ర ప్రజలు సురక్షితంగా ఉంటారన్నారు. మంగళవారం ఉండి నియోజకవర్గ కేంద్రంలో రఘురామకృష్ణం రాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి తన భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు.

ముఖ్యమంత్రి రవాణా కోసం భద్రతా కారణాల దృష్ట్యా పదేళ్లకు మించి వినియోగించిన హెలికాప్టర్ ను ఉపయోగించరాదు. గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కూడా భద్రతా వైఫల్యం కారణంగానే హెలికాప్టర్ ప్రమాదానికి గురయ్యారు. ఆరోజు రాజశేఖర్ రెడ్డి తన ప్రయాణాన్ని వాయిదా వేసుకుని ఉంటే, ఈరోజు రాష్ట్ర రాజకీయాలు వేరే రకంగా ఉండేవని రఘురామ కృష్ణంరాజు అన్నారు. నారా చంద్రబాబు నాయుడు చాల అదృష్టవంతులని, అందుకే ఎటువంటి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు. ఈ ప్రమాదం వెనుక ఎటువంటి కుట్ర కోణం లేదని తేల్చి చెప్పారు. ఒకవేళ అభియోగం మోపాల్సి వస్తే, ఎవరిపై మోపుతామని ఎదురు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఏవియేషన్ టీమే హెలికాప్టర్ ఎంపిక చేస్తుందని గుర్తు చేశారు. అందుకే ఎవరిపై ఎటువంటి అభియోగాలను మోపడానికి వీలు లేదన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రతలో భాగంగా హెలికాప్టర్



కొనుగోలు కోసం 50 కోట్ల రూపాయలు ఖర్చు చేయడమనేది పెద్ద ఖర్చు కాదని అన్నారు.

హెలికాప్టర్లు ఎప్పుడు మంచివి అందుబాటులో ఉండాలి అంటే ఉండవని, అందుకే సొంతంగా రాష్ట్ర ప్రభుత్వమే ఒక హెలికాప్టర్ కొనుగోలు చేసి ముఖ్యమంత్రి ప్రయాణాలకు అందుబాటులో ఉంచడం మంచిదని రఘురామకృష్ణం రాజు అన్నారు.

### ఆ సినీ నటిని ఎత్తుకొచ్చి ఉంటారు

గతంలో సిఐడి పోలీసులు ముందుగా ప్లాన్ చేసి నన్ను ఎత్తుకొచ్చినట్టుగానే, విజయవాడ పోలీసులు ముంబై పోలీసుల కనీసం సమాచారం ఇవ్వకుండా సినీ నటిని ఎత్తుకొచ్చి ఉంటారన్న అనుమానాన్ని రఘురామకృష్ణం రాజు వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి గతంలో అధికార దుర్వినియోగానికి పాల్పడి, నాపై రాజా ద్రోహం కేసు పెట్టారని, ముంబై సినీ నటిపై అటువంటి కేసు ఏమైనా పెట్టారా? అంటూ ప్రశ్నించారు. కేవలం ఐదు లక్షల రూపాయలు డిమాండ్ చేసిన సినీ నటిని అరెస్టు చేయడానికి, విజయవాడ పోలీసులు విమానంలో ముంబైకి వెళ్లి అరెస్టు చేసి తీసుకు వచ్చారన్నారు. విజయవాడ నుంచి విమానంలో ముంబైకి వెళ్లడానికి పోలీసులకు ఎంత ఖర్చయిందని నిలదీశారు.

### విజయ పాల్‌కు బెయిల్ లభించదు

పోలీస్ కస్టడీలో నన్ను చిత్రహింసలకు గురి చేసిన కేసులో ముందస్తు బెయిల్ కోసం విజయ్ పాల్ అనే పోలీసు అధికారి కోర్టు లో పిటిషన్ దాఖలు చేశారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఈ కేసులో వివరాలన్నీ చాలా స్పష్టంగా ఉన్నాయని, విజయ్ పాల్‌కు బెయిల్ లభిస్తుందని తాను భావించడం లేదన్నారు. విజయ్ పాల్ ఇప్పటివరకు పరారీ లోనే ఉన్నట్లు నాకు సమాచారం ఉందన్న రఘురామకృష్ణంరాజు, తప్పు చేశారు కాబట్టే విజయ్ పాల్ పరారీలో ఉన్నాడని తెలిపారు.

### కలుషిత నీరే అన్నింటికీ కారణం

కలుషిత నీరే అన్నింటికి కారణమని, మంచినీటి సరఫరా కోసం పరిమళ లైన్ సిద్ధం చేస్తున్నామని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. దుంప గడప వ్యవహారం మళ్లీ పునరావృత్తం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. దుంపగడప లో ప్రబలిన వ్యాధి ప్రాణాంతకమైనది కాదని, మందులు వాడడంతో తగ్గుముఖం పడుతోందని చెప్పారు.

### ఆక్రమణలన్నీ తొలగిస్తాం

రానున్న 15 రోజుల్లో పంట కాలువలపైనున్న ఆక్రమణలన్నీ తొలగించి మంచినీటి వనరులను అందరికీ అందుబాటులోకి తీసుకురానున్నట్టు రఘురామ కృష్ణంరాజు తెలిపారు . అలాగే రెండు మూడు డ్రైన్లలో పూడికతీత ద్వారా, మురుగు నీరు అంతా ప్రధాన డ్రైన్ ద్వారా ఉప్పుటేరులోకి పంపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైన్ల అభివృద్ధి కోసం గ్రామస్తుల సహకారంతోపాటు, ఉండి నియోజకవర్గ అభివృద్ధి నిధులలో నుంచి కొంత ఖర్చు చేస్తామని చెప్పారు.

### నేషనల్ హెల్త్ మిషన్‌తో మెరుగైన వైద్య సేవలు

ఒక్క ఉండి నియోజకవర్గానికే కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడానికి కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా సానుకూలంగా స్పందించారని రఘురామకృష్ణం రాజు తెలిపారు. తెలంగాణలోని ఒక ప్రాంతంలో, స్థానికంగా చింతలపూడిలో అరుదైన వ్యాధి లక్షణాలు బయటపడినట్టుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ తెలిపారని, దాన్ని నివారించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారన్నారు.

### డాక్టర్లకు టార్గెట్లు...

కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు డాక్టర్లకు టార్గెట్లను నిర్దేశిస్తున్నాయని, ఒక్కొక్కరు కోటి రూపాయలు బిల్లు చేయాల్సిందేనని లక్ష్యంగా నిర్దేశిస్తున్నాయని రఘురామ కృష్ణంరాజు విమర్శించారు. కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాల వైఖరితో వైద్యులు కూడా అవసరం ఉన్నా లేకపోయినా టెస్టులు రాస్తూ, రోగులను దోచుకుంటున్నారన్నారు. ఆర్ఎంపీ డాక్టర్లకు 40 శాతం కమిషన్లు ఇస్తూ వారి ద్వారా వస్తున్న రోగుల నుంచి రక్తం పిండి మరి డబ్బులు వసూలు చేస్తున్నారని చెప్పారు. విలేజ్ క్లినిక్ అనేది చాలా చక్కటి కాన్సెప్ట్ అని పేర్కొన్న ఆయన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసినప్పటికీ, సిబ్బందిని మాత్రం నియమించలేదన్నారు.

### ఆకివీడులో డయాలసిస్ కేంద్రం

**ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వం డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందన్న ఆశాభావాన్ని రఘురామకృష్ణం రాజు వ్యక్తం చేశారు. అయితే, ఇప్పటికీ భీమవరంలో డయాలసిస్ కేంద్రం లేకపోవడంతో, స్థానికంగా రాష్ట్ర ప్రభుత్వం డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. భీమవరంలో ఏర్పాటు చేసినంత మాత్రాన ఆకివీడులో ఏర్పాటు చేయకూడదని ఏమీ లేదన్న ఆయన, ఒకవేళ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోయినా ఆకివీడులో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు తన వద్ద దాతలు ఉన్నారని తెలిపారు.**

### ఉండి పాఠశాల అభివృద్ధి కోసం రూ. 60 లక్షలు

**ఉండి పాఠశాల అభివృద్ధి కోసం 60 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్టు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. అభివృద్ధి చెందిన ఉండి పాఠశాల ఫోటోలను చూసి ఎంతోమంది మెస్సేజ్‌లు చేస్తున్నారన్నారు. 65 నుంచి 70 ఏళ్ల వయో వృద్ధులు తమ పాఠశాల ఇంత బాగా అభివృద్ధి చెందుతుందని ఊహించలేకపోయామని పేర్కొంటున్నారన్నారు. ఉండి పాఠశాల క్రీడా ప్రాంగణంలో అన్ని ఆటలు ఆడుకోవడానికి వీలుగా కోర్టులను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.**

### నీ ఇల్లు గుళ్ళ చేసి నిన్ను బాగు చేస్తా అన్నట్టుగా మాజీ సీఎం వైఖరి

మద్యం ద్వారా డబ్బులు సంపాదించి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తానని సిగ్గు లేకుండా మాజీ ముఖ్యమంత్రి చెప్పేవారని రఘురామ కృష్ణంరాజు విమర్శించారు. నీ ఇల్లు గుల్ల చేసి నిన్ను బాగు చేస్తా అన్నట్టు ఆయన వైఖరి ఉందని మండిపడ్డారు. విద్యా, వైద్యాన్ని ప్రజలకు తక్కువ ఖర్చుకే అందించి, అవసరం ఉన్నవారికి ప్రభుత్వం సహాయం చేయగలిగితే చాలు అన్నారు. మీరు తాగాలి... తాగి డబ్బులు ఇస్తే నేను దానం చేస్తాను అనే కాన్సెప్ట్ ఎంత మాత్రం కరెక్ట్ కాదన్నారు. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టయి జైలులో ఉన్నఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్ట్ బెయిల్ మంజూరు చేయడాన్ని రఘురామ కృష్ణంరాజు స్వాగతించారు.

గత ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్లో జరిగిన వేలకోట్ల రూపాయల మద్యం కుంభకోణంతో పోలిస్తే, ఢిల్లీ లిక్కర్ కుంభకోణం చాలా చిన్నదని అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 28, ఆగస్టు 2024















# భూముల కబ్జా.. కబ్జా.. కబ్జా!

- ఇదీ వైసీపీ అయిదేళ్ళ పాలన
- వైసీపీ ఎమ్మెల్సీ తమ్ముడు, అనుచరుల గుప్పిట్లో దళితుల భూములు
- టీడీపీ నేతలపై అక్రమంగా కేసులు పెట్టిన పోలీసులపై చర్యలకు వినతి
- చెరువును కబ్జాచేసి అక్రమ లేఅవుట్‌లు వేసిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే
- ఇంకా దోపిడీ, కబ్జాదారులకు అధికారుల సహకారాలు... గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- అర్జీదారుల నుండి వినతులు స్వీకరించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

**మంగళగిరి, మహానాడు:**

గత అయిదేళ్ళ వైసీపీ పాలనలో భూములు కబ్జా చేశారని, ఇటువంటి దోపిడీదారులకు, అక్రమార్కులకు అధికారులు ఇంకా కొమ్ముకాస్తున్నారని.. వారి అన్యాయాలను అరికట్టి తమ భూములను విడిపించి తమకు న్యాయం చేయాలని బాధితులు మొరపెట్టుకున్నారు.

మంగళగిరి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) జాతీయ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), మంత్రి వాసంశెట్టి శుభాష్, ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ లకు అర్జీదారులు వినతులు అందించి తమ గోడును చెప్పుకున్నారు. అర్జీలు స్వీక రించిన నేతలు సమస్యలపై సంబంధిత అధికారులు, కలెక్టర్లు, నేతలకు ఫోన్లు చేసి సమస్యలను తెలియపరిచి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

- వైసీపీ నేతలు తనకు వారసత్వంగా వచ్చిన భూమిని కబ్జా చేసి ఇబ్బంది పెడుతున్నారని తిరుపతికి చెందిన మల్లికార్జునరావు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశాడు. వైసీపీ నేతల భూ కబ్జాపై కోర్టుకు వెళితే తనకే సానుకూలంగా తీర్పు వచ్చిందని... గతంలో వైసీపీ ప్రభుత్వ అండ చూసుకొని ఆ పార్టీ నేతలు భూమిని ఆక్రమించారని తనకు న్యాయం చేయాలని నేతల ముందు మల్లికార్జునరావు కోరారు.
- కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం లక్ష్మీపురం గ్రామంలో ఆమదాల చెరువుకు సంబంధించిన దాదాపు ఐదు ఎకరాలకు పైగా భూమిని ఆక్రమించి నాటి వైసీపీ ఎమ్మెల్యే, ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం ఆర్డీఓ వసంతరాయుడులు అక్రమ లేఅవుట్ లు వేశారని రావులపాలెం తెలుగు యువత అధ్యక్షుడు కోట చంద్రశేఖర్ గ్రీవెన్స్ లో నేతలకు ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో ఏపీ సీసీఎల్ వారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. చెరువు ఆక్రమణపై చర్యలు తీసుకోకుండా జగ్గిరెడ్డి అడ్డుకున్నారని... చెరువులో అక్రమ లేఅవుట్ లకు కారకుడైన జగ్గిరెడ్డి, అక్రమాలకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.
- వైసీపీ హయాంలో టీడీపీ నేతలను అసభ్యంగా తిడుతూ.. అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేసిన పోలీసు అధికారి మల్లికార్జున గుప్తాపై చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా నంద్యాలకు చెందిన జేవీ మనోహర్ రెడ్డి గ్రీవెన్స్ లో నేతలకు ఫిర్యాదు చేశారు.
- గత ప్రభుత్వం కళాకారులను విస్మరించిందని.. గుర్తింపు కార్డుల కోసం నాడు ఆఫీసుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని దయ చేసి పేద కళాకారులను గుర్తించి, తమకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖచే ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇప్పించవలసిందిగా పలువురు కళాకారులు గ్రీవెన్స్ లో వేడుకున్నారు.
- 1988లో 40 దళిత కుటుంబాలకు మంజూరు చేసిన 63 ఎకరాల ప్రభుత్వ భూమిని వైసీపీ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి తమ్ముడు జెడ్‌పీటీసీ దేవసాని సత్యనారాయణరెడ్డి 27 ఎకరాలు.. ఎమ్మెల్సీ అనుచరులు మిగిలిన భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకోని సాగుచేస్తున్నారని.. పొలం దగ్గరకు వెళితే అనరాని మాటలు అంటూ బెదిరిస్తున్నారని ఎమ్మార్వో, ఎంపీడీవో, కలెక్టర్ల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని కడప జిల్లా శ్రీ కాశినాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామానికి చెందిన బాధితులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.
- బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళితే తన భూమిని ఆక్రమించారని.. దిక్కున్న చోట చెప్పుకోమంటున్నారని తన భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోని తన భూమిని తనకు ఇప్పించాలని గుంటూరు జిల్లా కాకుమాను మండలానికి చెందిన చల్లగిరి అంకమ్మరావు గ్రీవెన్స్‌లో ఆవేదన వ్యక్తం చేశారు.
- నందికొట్కూరు నియోజకవర్గం వైసీపీ నేతల ప్రోద్భలంతో సీఐ విజయ్ భాస్కర్, ఎస్సై పి. నాగార్జునలు తనపై అక్రమ కేసులు పెట్టి రౌడీ షీట్ ఓపెన్ చేశారని... చిత్రహింసలు పెట్టి వేధించారని.. తాను టీడీపీ కోసం పనిచేస్తున్నాన్న కోపంతోనే తనపై అన్యాయంగా అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టారని నంద్యాల జిల్లాకు పగిడ్యాల మండలం కె.మచ్చుమర్రి గ్రామానికి చెందిన కాటం చిన్ననాగన్న గ్రీవెన్స్ లో నేతల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తనపై అక్రమ కేసులను తొలగించాలని వేడుకున్నారు.
- తన కూతురు నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం ఓ మెడికల్ అకాడమీలో చేరిందని అక్కడ ఫుడ్ పడక జ్వరం రావడం.. ఆరోగ్య పరిస్థితి భాగలేకపోవడంతో మధ్యలో మానుకోవాల్సి వచ్చిందని.. అప్పటికే రూ. 50,500 ఫీజు కట్టామని మొత్తం ఫీజు కడితే కాని సర్టిఫికేట్లు ఇవ్వమని చెబుతున్నారని.. తన కూతురికి ఎంఈఎస్‌టీ కౌన్సిలింగ్ ఉందని.. డబ్బులు కట్టుకోలేని పరిస్థితి అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి సమస్యను గుంటూరుకు చెందిన గడ్డం వెంకటేశ్వర్లు తీసుకెళ్లగా వెంటనే కేంద్రమంత్రి ఆ అకాడమీ నిర్వాహకులకు ఫోన్ చేసి విద్యార్థిని సర్టిఫికేట్లు ఇచ్చేలా అకాడమి వారితో ఫోన్ లో మాట్లాడారు.
- తీసుకున్న అప్పును తిరిగి కడతామని చెప్పినా.. పోలీస్ స్టేషన్‌కు పిలిపించి తన కొడుకును తీవ్రంగా కొట్టి చంపారని.. అనంతపురం జిల్లా యల్లనూరు మండలం జంగంపల్లికి చెందిన మాదినేని రామంజినమ్మ గ్రీవెన్స్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. తమ కొడుకు చావుకు కారకులపై పుట్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు. తన కొడుకు చావుకు కారణమైన వారిని శిక్షించాలని ఆమె గ్రీవెన్స్ లో తన ఆవేదన వ్యక్తం చేశారు.
- కడప జిల్లా కాశినాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామ ఎస్సీ కులస్తులు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేస్తూ.. శ్మశానం లేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. రోడ్డు పక్కన వంకల్లో శవాలను పూడ్చుకోవాల్సి వస్తోందని తమకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని శ్మశానంకు కేటాయించి తమ ఇబ్బందులు తొలగించాలని వారు గ్రీవెన్స్ లో నేతల ముందు వేడుకున్నారు.
- విజయవాడ భవానీ పురం వెల్డింగ్ వర్కర్స్ యజమానుల సంక్షేమ సంఘం సభ్యులు నేతలకు విజ్ఞప్తి చేస్తూ.. ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన భూమిని గత టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చేందుకు ఏపీఐఐసీ సమ్మతించినా తరువాత వచ్చిన వైసీపీ దాన్ని పట్టించుకోలేదని.. ఎన్నిసార్లు నేతలు, అధికారులు చుట్టూ తిరిగినా తమ సమస్యను వినలేదని.. ఆగి పోయిన ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటును ప్రారంభించాలని సంఘ అధ్యక్షులు మధురాంతకం శ్రీనివాసరావు గ్రీవెన్స్ లో వేడుకొన్నారు.

అనేక మంది భూ కబ్జా బాధితులతో పాటు గత పాలనలో అర్హులైనా తమకు పింఛన్ లు రాలేదని కొందరు లబ్ధిదారులు పింఛన్‌ల కోసం గ్రీవెన్స్‌కు రాగా.. ఉద్యోగాలు కల్పించాలంటూ నిరుద్యోగులు, ఆరోగ్య సమస్యల దృష్ట్యా సీఎంఆర్ఎఫ్ అందించి ఆదుకోవాలని పలువురు గ్రీవెన్స్ లో వినతులు అందించారు. మరికొందరు చదువుల కోసం సాయం అర్థించగా.. చేసిన పనులకు బిల్లులు ఇప్పించాలని పనులు చేసిన కాంట్రాక్టర్లు వేడుకున్నారు. తమకు సరైన టైం స్కేల్ వర్తింప చేయడంలేదని మరికొంత మంది నాన్ టీచింగ్ ఉద్యోగులు గ్రీవెన్స్‌లో మొరపెట్టుకున్నారు.

## పదవులకోసం పోటెత్తిన నేతలు

పార్టీ కోసం కష్టపడిన నేతలు పదవులను ఆశిస్తూ పోటెత్తారు. తాము పార్టీకోసం చేసిన పనిని గుర్తించి తగిన పదవిని ఇచ్చి గౌరవించాలని రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన నేతలు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాశ్రీనివాసరావు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడులకు తమ వినతులను అందించారు. వారి నుండి వినతులను స్వీకరించిన నేతలు పార్టీకోసం కష్టపడిన వారి ఖచ్చితంగా గౌరవం దక్కుతుందని తగిన ప్రాధాన్యం ఉంటుందని వారికి భరోనా ఇచ్చి అర్జీలు స్వీకరించారు.









7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 28, ఆగస్టు 2024

## కేటీఆర్...చదువుకున్న అజ్ఞాని!

◆ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

హైదరాబాద్, మహానాడు: మాజీ మంత్రి కేటీఆర్ చదువుకున్న అజ్ఞాని అని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. సుప్రీంకోర్టు ఇచ్చిన బెయిల్ ను బండి సంజయ్ వ్యతిరేకించలేదు.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేననే విషయాన్ని బండి సంజయ్ బహిర్గతం చేశారు.. కవితకు బెయిల్ కోసం కాంగ్రెస్ నేతలు ప్రయత్నించింది నిజం కాదా? కవిత బెయిల్ కోసం వాదించిన వ్యక్తికి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా నిలబెట్టింది... రాజ్యసభ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నామినేషన్ ఎందుకు వేయలేదు? కాంగ్రెస్, బీఆర్ఎస్ 'క్విడ్ ప్రో కో' రాజకీయాలకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?.. స్వయం ప్రకటిత మేధావి మాజీ ఎంపీ వినోద్



కుమార్ కు మెదడు ఉండే మాట్లాడుతున్నారా? బండి సంజయ్ ట్వీట్ చేసిన దాంట్లో తప్పేముంది?

## ఎన్డీయే పాలనలో ప్రజల గొంతుకకు స్వేచ్ఛ


◆ కొమ్మాలపాటి



పల్నాడు, మహానాడు: గ్రామసభల్లో ప్రజానీకం గళమెత్తుతోందని, అయిదేళ్ళుగా మూగబోయిన ప్రజల గొంతుకకు ఎన్డీయే ప్రభుత్వంలో స్వేచ్ఛ లభించదని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) నేత కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఏమి కావాలన్నా రాజకీయ నాయకులను అడగలేక ఇబ్బంది పడ్డ మహిళలు.. తమ గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికతో ముందుకు వచ్చిన యువత... మహిళల అవసరాల కోసం ముందుకొచ్చి మాట్లాడిన ఆడపడుచులు.. ఇన్నాళ్లకు తమకి ఏం కావాలో అడిగే ప్రభుత్వం వచ్చిందని ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామీణ ప్రజలు.. అన్ని గ్రామాల నుండి కూటమి ప్రభుత్వం పై వెల్లువెత్తుతున్న అభినందనలు... కూటమి ప్రభుత్వం నిర్ణయంపై రాష్ట్ర వ్యాప్తంగా వెల్లివిరిసిన ఆనందం.. ఇన్నాళ్లకు తమ గ్రామంలో పండుగ వాతావరణం వచ్చిందని అంటున్న ప్రజలు అంటున్నారని తెలిపారు.

## హెూం మంత్రి అనితను కలిసిన సుగాలి ప్రీతి తల్లి

అమరావతి, మహానాడు: రాష్ట్ర హెూం మంత్రి అనితను సుగాలి ప్రీతి తల్లి మంగళవారం కలిసి తమకు న్యాయం చేయాలని కోరారు. తమకు న్యాయం కోసం ఏడేళ్లుగా తిరుగుతున్నామని, సుగాలి ప్రీతి కేసును సీబీఐకి ఇస్తున్నట్టు గత ప్రభుత్వం జీవో ఇచ్చిందని, సీబీఐ విచారణ ప్రారంభం కాకపోవడంతో ఢిల్లీ వెళ్లామని



చెప్పారు. ఆ జీవో టిష్యూ పేపర్తో సమానమని అధికారులు చెప్పారన్న ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఫేక్ జీవోలతో తమను మోసం చేసిందని తెలిపారు. సీఎస్ గా పనిచేసిన జవహర్ రెడ్డి కూడా తమకు అన్యాయం చేశారని చెప్పారు. కేసు పై త్వరగా విచారించాలని కోరారు. కేసు విచారణ సీఐడీకి అప్పగిస్తామని హెూంమంత్రి అనిత భరోసా ఇచ్చారు. ఈ కేసును త్వరితగతిన విచారించాలని మంత్రి సీఐడీ అధికారులను ఆదేశించారు.

## సుప్రీంకోర్టు కేంద్రం చేతిలో ఉన్నట్లు మాట్లాడటం సరికాదు

◆ లాయర్ అనేది వృత్తికి సంబంధించినది

◆ కవిత ఎప్పటికీ జైల్లో ఉండాలని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు భావిస్తున్నాయా?

◆ మాజీ మంత్రి,ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్,మహానాడు: ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం. ప్రజలకు ఢిల్లీ లిక్కర్ కేసుపై స్పష్టత వచ్చింది. ఢిల్లీ లిక్కర్ కేసు రాజకీయ ప్రేరేపిత కేసు. అప్రూవర్స్ అంటే ఒకరు ఇద్దరు ఉంటారు. కానీ ఢిల్లీ లిక్కర్ కేసులో 11 మంది అప్రూవర్లుగా మారారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఇప్పటి వరకు రికవరీ చేయలేకపోయారు.




సుప్రీంకోర్టు తీర్పును ప్రశ్నించే విధంగా బీజేపీ,కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. సుప్రీంకోర్టు జడ్జీలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకుంటున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో చాలామందికి బెయిల్ ఇచ్చారు. కవితకు బెయిల్ ఇవ్వడంలో అభ్యంతరం ఏంటి?

బెయిల్ అడగడం అనేది కవిత హక్కు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఏం లేదని మేము మొదటి నుండి చెప్తున్నాం. సుప్రీంకోర్టు కేంద్రం చేతిలో ఉన్నట్లు మాట్లాడటం సరికాదు. లాయర్ అనేది వృత్తికి సంబంధించినది. కవిత ఎప్పటికీ జైల్లో ఉండాలని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు భావిస్తున్నాయా? రేపు కవిత శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి హైదరాబాద్ ఇంటికి చేరుకుంటారు.



## ఏలేశ్వరం ఘటన ఆందోళనకు గురిచేసింది..

● మంత్రి నారా లోకేష్

అమరావతి, మహానాడు: కాకినాడ జిల్లా ఏలేశ్వరం గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన ఆందోళనకు గురి చేసిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విద్యార్థునులకు మెరుగైన చికిత్స అందించాల్సిందిగా విద్య, వైద్య శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి అధికారులను కోరారు.

## దివ్యాంగురాలికి ఎమ్మెల్యే బొలిశెట్టి మూడు చక్రాల సైకిల్ పంపిణీ

విజయవాడ, మహానాడు: జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఉదయం జనవాణి కార్యక్రమం నిర్వహించారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా నంబూరు గ్రామానికి





చెందిన దివ్యాంగురాలు పి.ధనలక్ష్మికి బొలిశెట్టి శ్రీనివాస్ మూడు చక్రాల సైకిల్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక నిల్వలపై తాజా పరిస్థితిని ప్రకటించిన ప్రభుత్వం



విజయవాడ,మహానాడు: రాష్ట్రంలో 28వ తేదీ బుధవారం నాటికి 56 నిల్వ కేంద్రాలలో 16,65,586 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. మంగళవారం ఒక్కరోజే 35,523 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం 2,739 దరఖాస్తులు గనుల శాఖకు అందాయన్నారు. వీరిలో 2,545 మంది దరఖాస్తు దారులకు 33,181 మెట్రిక్ టన్నుల ఉచిత ఇసుకను అందించటం జరిగిందని మీనా వివరించారు. తేదీ మారే సమయానికి దరఖాస్తుదారులు అందరికే ఇసుక చేరుతుందన్నారు.

## కవిత ఓ ఫైటర్

◆ సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీ ఆప్ కుమ్మక్కయినట్టా?

◆ బీఆర్ఎస్కు బీజేపితో ఎలాంటి పొత్తు ఉండదు

◆ బీఆర్ఎస్ హైదరాబాద్ ఇన్చార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్



హైదరాబాద్,మహానాడు: కవితకు బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టుకు ధన్యవాదాలు.

విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఈడీ, సిబిఐల దర్యాప్తు తీరు ను తీవ్రంగా ఆక్షేపించాయి. వారి వ్యాఖ్యలతో ఈ కేసు నిలవదని స్పష్టమైంది.

కవిత ఓ ఫైటర్. జైలు నుంచి విడుదలయ్యాక పార్టీ బలోపేతం కోసం ఆమె పోరాటం కొనసాగుతుంది. బీ జే పి తో పొత్తు లో భాగంగానే కవితకు బెయిల్ వచ్చిందని కాంగ్రెస్ నేతలు మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు వాదనకు నిలవవు. ఆమ్ ఆద్మీ పార్టీ ఇండియా కూటమి లో భాగస్వామి.

ఆ పార్టీ నేత సిసోడియా కు బెయిల్ ఇదే కేసులో బెయిల్ వస్తే, కాంగ్రెస్ స్వాగతించి కవిత విషయం వచ్చే సరికి వేరే విధంగా మాట్లాడటం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీ ఆప్ కుమ్మక్కయినట్టా? తప్పుడు వాదనలతో కాంగ్రెస్ ప్రజల్లో మరింత పలుచన కావొద్దు. బీఆర్ఎస్కు బీజేపితో ఎలాంటి పొత్తు ఉండదు.

## బీజేపీ ఆడిన రాజకీయ డ్రామాగా తేలిపోయింది

◆ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్

హైదరాబాద్,మహానాడు: బీఆర్ఎస్ నాయకురాలు కవితకి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని స్వాగతిస్తున్నాం, రాజకీయ ప్రేరణతో కవితపై పెట్టిన అక్రమ కేసు. 493 సాక్షులను విచారించినప్పటికీ ఒక్క రూపాయి మనీ లాండరింగ్ జరిగినట్లు ED, CBI నిరూపించలేక పోయింది. కేవలం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మనో నిబ్బరాన్ని దెబ్బ తీయడానికి, బీజేపీ ఆడిన రాజకీయ డ్రామాగా తేలి పోయింది.




న్యాయపరంగా కవితకు బెయిల్ వస్తే, బిజెపి కాంగ్రెస్ సుప్రీంకోర్టు తీర్పును తప్పు పడుతూ కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్నారు, కేంద్ర మంత్రి గా ఉన్న బండి సంజయ్, ఎంఎల్సీ మహేష్ గౌడ చేసిన వ్యాఖ్యలు కోర్ట్ సుమోటోగా తీసుకోవాలని కోరుతున్నాం. బీజేపీతో బీఆర్ఎస్ కొమ్ముక్కు అయ్యిందని కాంగ్రెస్ అనడం హాస్యాస్పదం. అప్ పార్టీ నాయకునికి బెయిల్ రావడానికి కాంగ్రెస్ బీజేపీ తో కొమ్ముక్కయ్యిందా అని ప్రశ్నిస్తున్నాం.

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులోనూ, రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయడంలోను విఫలం కావడాన్ని ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ నిలదీస్తున్న సందర్భంగా ప్రభుత్వం ఎదురుదాడులు చేస్తున్నది, తెలంగాణలో బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ను మీరు ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొంటాం.

కవిత విడుదలపై రాజకీయాలు మానుకొని హామీల పై దృష్టి పెట్టండి. మహిళా నేతకు బెయిల్ వస్తే రెండు పార్టీలు ఆగమాగం కావడం విచారకరం.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్,మహానాడు: సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ మంగళవారం సాయంత్రం సితాఫలమండీలో త్రీస్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీ కృష్ణుని విగ్రహానికి



ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను పద్మారావు గౌడ్ ప్రారంభించారు. సమాజంలోని ప్రతి ఒక్కరు శ్రీ కృష్ణుని మార్గాన్ని అవలంభించాలని, భగవద్గీతా సారాన్ని పాటించాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నిర్వాహక సంఘం అధ్యక్షులు బొగ్గుల కృష్ణ, నేతలు సాయి నాద్, జీ.వీ.కృష్ణ, అశ్విన్ కుమార్, చెన్నయ్య, వై.వీ.బాలాజీ, మురళి తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 28, ఆగస్టు 2024

- బండి సంజయ్‌కి అసలు తెలివి ఉందా?
- బీజేపీలో చేరితే కేసులు లేకుండా చేస్తున్నారు
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమా భరత్ కుమార్




## ఎన్ని రోజులు జైల్లో ఉండాలనేది

# అమిత్ షా నిర్ణయిస్తారా?

హైదరాబాద్,మహానాడు:
ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడం పట్ల సంతోషంగా ఉన్నాము. తెలంగాణ ఉద్యమంలో ఎమ్మెల్సీ కవిత సంస్కృతి పరంగా కీలక పాత్ర పోషించారు. బతుకమ్మ పండుగను ప్రపంచ వ్యాప్తంగా కవిత తీసుకువెళ్లారు. రాజకీయ నేతలు ఈ కేసులో లేకపోతే 15 రోజుల్లో బెయిల్వచ్చే కేసు ఇది.

బీజేపీ వ్యతిరేక పార్టీలకు చెందిన రాజకీయ నేతలు ఈ కేసులో వున్నారు కాబట్టే జైల్లో పెట్టారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఒక్క రూపాయి రికవరీ చేయలేదు. లిక్కర్ పాలసీ నిర్ణయం పైన కేసులు పెట్టారు. సౌత్ గ్రూప్ అని పేరు పెట్టి అహంకారంతో వ్యవహరించారు.

చార్జ్‌షీట్ దాఖలు చేసిన తర్వాత జైల్లో ఎందుకు ఉండాలని కోర్టు అడిగింది. అడిషనల్ సోలిసిటర్ జనరల్ ఆ ప్రశ్నకు నీళ్లు నమిలారు. సూచనలు తీసుకుని సమాధానం తీసుకుని సమాధానం చెబుతా అని ఆయన అన్నారు. అంటే ఎన్ని రోజులు జైల్లో ఉండాలనేది అమిత్ షా నిర్ణయిస్తారా ?

మహిళలకు బెయిల్ విషయంలో కొన్ని చట్టబద్ధమైన హక్కులు ఉంటాయి. ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఆలస్యం అయినా ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చింది. బండి సంజయ్ అనాలోచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. బండి సంజయ్‌కి అసలు తెలివి ఉందా?

సుప్రీంకోర్టులో లాయర్లు పార్టీల తరపున ఉండరు. ముకుల్ రోహత్గీ బీజేపీ ప్రభుత్వంలో సుప్రీంకోర్టులో అటార్నీ జనరల్‌గా ఐదేళ్ళు పని చేశారు. ముకుల్ రోహత్గీ సీనియర్ లాయర్. కేంద్ర హోంశాఖా సహాయ మంత్రి హోదాను బండి సంజయ్ కాపాడుకోవాలి. మేము బాంఛన్ అంటే కవిత ఎప్పుడో బయటకు వచ్చేది.చట్టప్రకారం కొట్లాడదామనే మేము ముందుకు వెళ్ళాము.

స్త్రీలను ఇబ్బంది పెట్టిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ పై చర్యలు తీసుకోలేదు. బీజేపీలో చేరిన హిమంత బిశ్వశర్మపై కేసులు లేకుండా చేసి సీఎంను చేశారు

ఏపీలో టీడీపీ నుంచి బీజేపీలో చేరిన ఇద్దరు రాజ్యసభ సభ్యులపై ఈడీ కేసులు ఎందుకు నడవడం లేదు? ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతో బీజేపీలో చేరిన ఎంతో మంది నేర చరితుల పై విచారణ జరగడం లేదు.

బీజేపీలో చేరితే కేసులు లేకుండా చేస్తున్నారు. కవిత పై పెట్టిన కేసు రాజకీయ ప్రేరేపిత కేసు. కేసీఆర్ ను ఇబ్బంది పెట్టే కుట్ర చేశారు.

### కోర్టు ధిక్కరణ కేసులు వేస్తాం: సోమా భరత్ కుమార్

కవితకు బెయిల్‌పై కొందరు కాంగ్రెస్ నేతలు పిచ్చి వ్యాఖ్యానాలు చేస్తున్నారు. న్యాయస్థానాలు ఇచ్చే తీర్పుల పై వ్యాఖ్యానించే ముందు అన్ని తెలుసుకుని మాట్లాడాలి. ఈ తీర్పుకు రాజకేయాలకు సంబంధం లేదు. కోర్టును కించపరిచేలా మాట్లాడితే, కోర్టు ధిక్కరణ కేసులు వేస్తాం.




## ప్రజలను చైతన్యవంతులు చేయడంలో

# జర్నలిస్టుల పాత్ర కీలకం

- దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

మార్కాపురం, మహానాడు:
సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యం చేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సోమవారం మార్కాపురం టౌన్‌లో జరిగిన ప్రకాశం జిల్లా ఏపీయూడబ్ల్యూజే సమావేశం జరిగింది. లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విలేకర్లకు జీతాలు ఉండవని.. వారి అభిరుచి మేరకు జర్నలిస్టులు వృత్తిలో కొనసాగుతారని తెలిపారు. దర్శి నియోజకవర్గంలో తాను రాజకీయ రంగ ప్రవేశం చేసినటప్పటి నుంచి ఇప్పటివరకు తన ప్రయాణంలో జర్నలిస్టులు సహాయ సహకారాలు అందించారని గుర్తు చేసుకున్నారు. సమాజంలో ఉన్న మంచి.. చెడుల గురించి తనకు తెలియజేస్తూ.. అప్రమత్తం చేస్తూ.. పాజిటివ్ దృక్పథంతో నియోజకవర్గం బాగుకోసం తాను కృషి చేయడంలో విలేకర్ల పాత్ర ఎంతో ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తాను కట్టు బడి ఉంటానని భరోసా ఇచ్చారు. ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి ప్రదాత, అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాన్ నేతృత్వంలో 80 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ప్రజాప్రభుత్వం ముందుకు నడుస్తోందని చెప్పారు.

ఏపీడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర నాయకత్వంలో ఐవీ సుబ్బారావు లాంటి అనుభవజ్ఞులు కమిట్మెంట్‌గా పనిచేయడం, జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడటం అభినందనీయమన్నారు. ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వ కృషికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. చిన్న, పెద్ద పత్రికలు.. చిన్న, పెద్ద ఛానళ్లు అని సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ నివేశన స్థలాలు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జర్నలిస్టుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేశారని, ఇళ్ళస్థలాల పంపిణీ పై మేనిఫెస్టో హామీని నిలబెట్టుకోలేక చేతులెత్తేసిన తీరును గొట్టిపాటి లక్ష్మి గుర్తు చేశారు. కనీసం మీడియా సమావేశాలకు దూరం పాటించారని.. జగన్ సలహాదారుగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి అన్నీతానై జర్నలిస్టులతో మాట్లాడేవారని.. మీడియాను గౌరవించని నాటి ప్రభుత్వ తీరు అందరికీ తెలుసునన్నారు.

కోవిడ్ సమయంలో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని గత రాజకీయ నాయకుల మాదిరిగా జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేసే నైజం తనది కాదన్నారు. జర్నలిస్టుల కష్టాలలో తాను తోడుగా ఉంటానని... జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తన కార్యాలయానికి వచ్చి నేరుగా తనను కలవచ్చని.. వారి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందిస్తానని.. దర్శిలో జర్నలిస్టు కుటుంబాలకు మెగా వైద్యశిబిరం నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కనిగిరి శాసనసభ్యుడు ఉగ్ర నరసింహ రెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యుడు బి. న్. విజయ్ కుమార్, చీరాల శాసనసభ్యుడు ఎం. ఎం. కొండయ్య , శ్రీ దామచర్ల సత్య,యర్రగొండపాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాతకు సర్కారు అండ

- ఎరువుల తూకాలు, ధరల్లో తేడాలు వద్దు
- కొత్త చట్టాలను అనుసరించండి
- రైతును మోసం చేస్తే ఉపేక్షించం
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



విజయవాడ, మహానాడు:
కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం... ప్రతి అడుగులో రైతుని ఆదుకునేందుకు అంకితభావంతో పని చేస్తోంది.. రైతుకి భరోసా ఇచ్చే విధంగా ముందుకు వెళ్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని పౌరసరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరువులు, పురుగు మందుల తయారీదార్లు, డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

యూరియా, డి.ఏ.పి., ఎరువులు, పురుగు మందుల అమ్మకాల విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. కొలతలు, ధరల్లో తేడాలు లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. రైతు మోసపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బరువు, ఎమ్మార్పీల్లో తేడాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ జనవరి నుంచి అమల్లోకి వచ్చిన యూనిట్ సేల్ ప్రైస్ నిబంధనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

తూనికలు, కొలతల శాఖ జాయింట్ కంట్రోలర్ బి. రామ్ కుమార్ తూనికలు, కొలతల శాఖలో కొత్తగా వచ్చిన చట్టాలు, నిబంధనలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్న అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్నాం. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా తూనికలు, కొలతల శాఖ నిర్వహించిన తనిఖీల్లో యూరియా, డీఏపీ ధరలు, కొలతల్లో తేడాలు, బ్లాక్ మార్కెటింగ్ కారణంగా రైతులకు ఇబ్బంది కలుగుతున్న విషయం దృష్టికి వచ్చింది.

### 252 కేసులు నమోదు

తూనికలు, కొలతల శాఖ నుంచి ఇటీవల క్షేత్ర స్థాయిలో చేపట్టిన తనిఖీల్లో రాష్ట్రవ్యాప్తంగా 252 కేసులు నమోదు చేశాం. అందులో ఎక్కువ కేసులు కొలతల్లో తేడాలు ఉన్నాయని పెట్టినవే ఉన్నాయని మంత్రి మనోహర్ అన్నారు. రైతుని ఇబ్బంది పెట్టే విధంగా కొలతల్లో తేడాలు చేస్తే ఉపేక్షించేది లేదు. ఒక్కోచోట బస్తాకి రెండు, మూడు కేజీలు తేడాలు ఉంటున్నాయి. కొలతల విషయంలో తేడాలు ఉండకూడదు. ప్రతి బ్యాగు బరువు చూసి అమ్మాలి. మరికొన్ని అధికధరల వసూళ్లకు సంబంధించిన కేసులు ఉన్నాయి. రవాణాలో బరువు తగ్గితే ఉన్న కొలత లెక్క కట్టి దాని మేరకే ధర చెల్లించే ఏర్పాటు చేయాలి. ఎక్కడా రైతుకి మాత్రం ఇబ్బంది కలుగ కుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

### గత ప్రభుత్వంలో రైతుకు ఇబ్బంది

గత ప్రభుత్వంలో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఎరువులు, విత్తనాల కొరత ప్రధానంగా రైతుని ఇబ్బందిపెట్టింది. ఈ ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి నెలా పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమీక్షించి రైతుల పక్షాన నిలబడతాం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చట్టాల్లో ఎప్పటికప్పుడు మార్పులు వస్తాయి. మారిన చట్టాలకు అనుగుణంగా అంతా ముందుకు వెళ్లాలి. కొత్తగా అమల్లోకి వచ్చిన యూనిట్ సేల్ ప్రైస్ నిబంధనను తయారీదార్లు కచ్చితంగా అమలు చేయాలి. అదే సమయంలో తయారీదార్లు క్షేత్ర స్థాయిలో డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా దృష్టి సారించాలి. తయారీదార్లు, డీలర్లకి కొత్త చట్టాల పట్ల అవగాహన కల్పించడం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేశాం. ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటుంది. రైతుకి భరోసా కల్పించకపోతే మనం తప్పు చేసిన వారిమవుతాం.

### రైతు సంతోషమే మన సంతోషం

కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా వినియోగదారుడి పక్షాన నిలబడుతుంది. రైతు సంతోషంగా ఉంటేనే మనమంతా సంతోషంగా ఉంటామని మంత్రి అన్నారు. సరుకు కొరత వల్ల బ్లాక్ మార్కెట్ జరుగుతోందని చెబుతున్నారు. మనం మంచి చేయాలి అనుకుంటే ఎలాగైనా చేయొచ్చు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా కందిపప్పు ధరల్ని నియంత్రించిన విధానం అందుకు ఉదాహరణ. కంది పప్పు కేజీ రూ.180 ఉన్నప్పుడు హోల్ సేలర్స్, రిటెయిలర్స్ తో సమావేశం ఏర్పాటు చేస్తే మొదట రూ.160కి ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఇప్పుడు శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు మరో రూ.10 తగ్గించి రూ.150కి కేజీ ప్రజలకు ఇవ్వగలుగుతున్నాం. ప్రస్తుతం రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు. తయారీదార్లు, డీలర్లు రైతుల్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళ్లాలి. ఖరీఫ్ సమయానికి మీ నుంచి సహకారం అవసరం. ఉద్దేశపూర్వకంగా ఎవరి మీదా కేసులుపెట్టం. ప్రభుత్వపరంగా చట్టానికి లోబడి ముందుకు వెళ్తాం. అంతా రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. రైతుని కాపాడుకుందాం అన్నారు.

# పెద్దిరెడ్డిని ఏమీ చేయలేరా?

- కూటమి ప్రభుత్వానికి బాధ్యత ఉందా లేదా?
- అరాచక పెదిరెడ్డిపై ఇప్పటికే చర్యలు తీసుకోలేదు
- సర్కారు తీరుపై బీసీవై అధినేత రామచంద్ర యాదవ్ మండిపాటు



విజయవాడ,
"మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం చేస్తే ఇప్పటికీ విచారణ పేరుతో సాగదీస్తున్నారు.. భూములు కబ్జా చేసి, అరాచకాలు చేసిన పెద్దిరెడ్డి పై ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారు." అంటూ భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ మండి పడ్డారు.

సర్కారు తీరుపై అనేక సందేహాలు వ్యక్తం చేస్తూ కీలక ప్రశ్నలు సంధించారు. సోమవారం విజయవాడలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ అరాచకాలు, ఈ ప్రభుత్వ వైఖరి, పెద్దిరెడ్డి విషయంలో నిర్లప్తత అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు..

### పెద్దిరెడ్డి అక్రమాల నిగ్గు తేల్చలేరా?

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక అరాచక వాది.. భూ కబ్జాలు చేశాడు, రైతుల నుండి పాలను తక్కువ ధరకు దోచుకున్నాడు.. భూములు లాక్కుని పరిహారం ఎగ్గొట్టాడు.. ప్రజలను బెదిరించి భయపెట్టి, అధికారులను లొంగ దీసుకుని అక్రమాలు చేశాడు.. వీటిపై అసలు విచారణ లేకుండా.. పుంగనూరు నియోజకవర్గంలో చిన్న పిల్లాడిని అడిగినా చెప్తారు. అటువంటి పాపాల పెద్దిరెడ్డిని ఇప్పటికీ ఏమి చేయలేకపోయారు.. పుంగనూరు వస్తే చంద్రబాబుపై రాళ్ళు వేయించి, తిరిగి అతనిపైనే అక్రమ కేసు పెట్టించి, క్యాడర్ నీ హింసించిన వ్యక్తిపై ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ప్రేమ చూపిస్తుంది. ఏమైనా అతనితో రహస్య బంధం కొనసాగిస్తు న్నారా..? అంటూ నిలదీశారు.

ప్రజల అభీష్టం అనుగుణంగా పాలిస్తేనే..

రాష్ట్రంలో ప్రజలు గత అయిదేళ్ల పాలనతో విసిగి పోయారు. అరాచకాలు, అవినీతి, వివాదాలు, కక్ష సాధిం పులు, కేసులుతో అంతా రివర్స్ పాలన సాగించారు. దీంతో ప్రజలు కూటమికి చారిత్రక తీర్పు ఇచ్చారు.. ఈ తీర్పు చంద్రబాబు బ్యాచ్‌పై బాధ్యత పెంచింది. అందుకు అను గుణంగా పరిపాలన సాగించాలి. గత అవినీతిని బయటకి తీయాలి, అక్రమార్కులను వదిలి పెట్టకూడదు.

అదే సమయంలో ప్రజలకు జవాబుదారీగా ఉండాలి.అలా కాదు, మేము దోచుకుంటాం. వాళ్ళ అవినీతిలో వాటాలు తీసుకుంటాం అని ఈ ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు. ప్రజలతో పాటూ బీసీ యువజన పార్టీ కూడా నిత్యం ఈ ప్రభుత్వ పనితీరు పరిశీలిస్తూ ఉంటుంది. పాలన గాడి తప్పినా, అవినీతిలో వాటాలు వెతికినా.. ప్రజల తరపున మా పార్టీ రోడ్డెక్కి వీధి పోరాటాలు చేస్తామని, ఏ మాత్రం ఉపేక్షించబోమని రామచంద్ర యాదవ్ హెచ్చరించారు.

# నేత్రదానంతో మరికొందరికి చూపు

- వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ పిలుపు

అమరావతి,మహానాడు:
మనిషి మరణానంతరం తన నేత్రదానంతో మరికొందరికి చూపు రప్పించవచ్చని ప్రజారోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్, జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్ పిలుపునిచ్చారు. ఈ నెల 25వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకూ నిర్వహిస్తున్న జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ప్రచార పోస్టర్, కరపత్రాన్ని ఆయన సోమవారం మంగళగిరి ఎపిఐఐసి భవన సముదాయంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ధ్గాపు 1,312 మిలియన్ల మంది ప్రజలు నల్లగుడ్డు దెబ్బతినటం వల్ల అంధత్వంతో బాధపడుతున్నారని చెప్పారు. వారికి నల్లగుడ్డు మార్పిడి శస్త్ర చికిత్స ద్వారా తిరిగి చూపు తెప్పించవచ్చన్నారు. అందువల్ల అందరూ నేత్రదానం చేసేందుకు అంగీకారం తెలియచేయాలని ఆయన కోరారు.

ప్రస్తుతం సంవత్సరానికి కేవలం 60 వేల నుండి 70 వేల వరకూ మాత్రమే కార్నియా (నల్లగుడ్ల)ను సేకరిస్తున్నామని ఆయన వివరించారు. మరణానంతరం మనం చేయగలిగింది ఒక్క నేత్రదానమేనని, కావున అందరూ ముందుకు వచ్చి



నేత్రదానానికి అంగీకార పత్రాలు అందచేయాలని ఆయన సూచించారు.

నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా రాష్ట్రంలో ర్యాలీలు, సమావేశాలు, విద్యార్థులతో క్విజ్ కాంపిటీషన్ల వంటి వాటిని నిర్వహించి ప్రజల్లో నేత్రదాన ఆవశ్యకతపై అవగాహన పెంపొందించాలని ఆయన ఎన్ పిసిబి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ నాయక్‌ను ఆదేశించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్లు, జాయింట్ డైరెక్టర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 28, ఆగస్టు 2024

## క్యాన్సర్ పేషంట్ గౌస్‌కి రూ.70 వేల సాయం

నరసరావుపేట, మహానాడు:
నరసరావుపేట పట్టణానికి చెందిన షేక్ కరిముల్లా కుమారుడు షేక్ గౌస్ ఎనిమిదో తరగతి చదువుతున్న బాలుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండడంతో రూ.70 వేల సాయం అందింది. నరసరావుపేటకు చెందిన మా ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు స్వర్ణ నాగరాజుకి సమాచారం తెలియజేయడం, ఆయన సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో పట్టణంలోని ప్రముఖులు, వ్యాపారస్తులు స్పందించారు.

మొత్తం 70 వేల రూపాయలను సేకరించి అందించారు.





## చంద్రబాబు పారదర్శక పాలన

- ప్రభుత్వంలో అన్ని బహిరంగమే
- రహస్య GO లకు స్వస్తి


మంగళగిరి,మహానాడు:
రాష్ట్రంలోకి కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టింది. తమ ప్రభుత్వం ప్రజలకు ఏమి హామీ ఇచ్చిందో..అదే చేస్తూ..ప్రజాభిమానాన్ని సంపాదించుకుంటోంది. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే గత ప్రభుత్వానికి, ఇప్పటి ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను స్పష్టంగా చాటి చెబుతోంది.

గత జగన్ ప్రభుత్వం ఏమి చేసినా..దొంగచాటు వ్యవహారాలు చేస్తూ ప్రజలను ప్రతి నిత్యం మోసం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు..చంద్రబాబుపై నిత్యం అసత్యాలతో దాడి చేసి, అధికారంలోకి వచ్చిన తరువాత పరదాలతో తిరిగారు. పాలనలోనూ రహస్య జీవోలు ఇస్తూ..ప్రభుత్వం ప్రజలకు ఏమి చేస్తుందో తెలియకుండా చేశారు. ప్రభుత్వ జీవోలు ప్రజలకు అందుబాటులో లేకుండా, ఇష్టారాజ్యంగా వ్యవహరించారు.

రహస్య జీవోలపై అప్పట్లో కొందరు హైకోర్టును ఆశ్రయించినా జగన్ ప్రభుత్వంలో ఇసుమంతైనా చలనం కలగలేదు. మొండిగా, బండగా, మూరంగా వ్యవహరించిన జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు పాతాళలోకానికి తొక్కేశారు. గతంలో అందరికీ అందుబాటులో ఉన్న జీవో వెబ్‌సైట్‌ను మార్చివేసి.. ఎపి గెజిట్ అంటూ జగన్ తన రహస్య కార్యకలాపాలను సాగించారు.

అయితే..ఇప్పుడు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా గతంలో ఉన్న జీవో వెబ్‌సైట్‌ను మళ్లీ పునరుద్ధరించింది. ప్రభుత్వం విడుదల చేసే అన్ని జీవోలను ఇక నుంచి గతంలో ఉన్నట్లే... https://goir.ap.gov.in/లో ఉంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. తాము పారదర్శకంగా వ్యవహరిస్తామని కూటమి ప్రభుత్వం ఈ చర్య ద్వారా చాటి చెప్పింది.







ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లిలోని ఆయన నివాసంలో బీజేపీ నేషనల్ జాయింట్ జనరల్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) శివప్రకాష్, రాజమండ్రి ఎంపీ, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు.



## అక్రమ కట్టడాలు తొలగించేందుకు సమయం ఇస్తున్నాం

- విద్యా సంస్థలు కాబట్టి అకడమిక్ ఇయర్ మధ్యలో చర్యలు తీసుకుంటే విద్యార్థులకు నష్టం
- ఓవైసీ కాలేజ్ విషయంలో ఒకడుగు వెనక్కి వేసిన హైడ్రా
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్,మహానాడు:
చాంద్రాయణ గుట్ట సలకం చెరువు లోని ఒవైసీకి చెందిన ఫాతిమా కాలేజీపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.అక్రమ కట్టడాలు తొలగించేందుకు సమయం ఇస్తున్నాం. విద్యా సంస్థలు కాబట్టి అకడమిక్ ఇయర్ మధ్యలో చర్యలు తీసుకుంటే విద్యార్థులకు నష్టం. విద్యార్థులు రోడ్డున పడ కూడదని మాత్రమే ఆలోచిస్తున్నాం. వాళ్లకు వాళ్లుగా తొలగించక పోతే హైడ్రానే చర్యలు తీసుకుంటుంది. ఒవైసీ అయినా, మల్లారెడ్డి అయినా అందరికీ ఒకటే రూల్.



బద్వేలు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నేత , యువ నాయకుడు చెరుకూరి రవికుమార్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును, మర్యాదపూర్వకంగా ఆయన ఛాంబర్‌లో కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి, వైసీపీ నేతల ఆగడాలపై సీఎంతో చర్చించారు. దీనికి స్పందించిన సీఎం చంద్రబాబునాయుడు.. బద్వేలు నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో పార్టీ నేతల పనితీరుకు సంబంధించి తన వద్ద నివేదిక ఉందని, త్వరలోనే దానిపై చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.



## బిజెపి సభ్యత్వాలపై ఏపీ నేతలతో శివప్రకాష్ జి భేటీ

విజయవాడ, మహానాడు:
బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి నివాసంలో బిజెపి ఎమ్మెల్యే లు మంత్రులు హాజరయ్యారు.
ఈసందర్భంగా అఖిల భారత సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ జీ ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాల పై దిశానిర్దేశం చేశారు.
కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎం పి సిం రమేష్,రాష్ట్ర మంత్రి వై సత్య కుమార్, ఫ్లోర్ లీడర్ పెన్మత్స విష్ణు కుమార్ రాజు, విప్ ఆది నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే లు సుజనా చౌదరి, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, డాక్టర్ పార్ధసారథి, ఎన్ ఈశ్వర రావు, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ తదితరులు ఉన్నారు.




## సెప్టెంబర్ 5, 6 తేదీల్లో హెచ్ఐసీసీలో "గ్లోబల్ ఏఐ సమ్మిట్"

- ప్రపంచ ఏఐ రాజధానిగా హైదరాబాద్
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్,మహానాడు:
హైదరాబాద్ నగరంలో సెప్టెంబర్ 5, 6 తేదీల్లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే గ్లోబల్ ఏఐ సదస్సు నేపథ్యంలో హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసియా) ఒక కర్టెన్ రైజర్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. పరిశ్రమ భాగస్వామిగా, హైసియా తెలంగాణ ప్రభుత్వంతోను, ఇతర పరిశ్రమలతోను సన్నిహితంగా వ్యవహరిస్తూ, సదస్సు విజయవంతం కావడానికి తనవంతు ప్రయత్నం చేస్తోంది.

ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఆయనతోపాటు తెలంగాణ ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, ఐటీఈ అండ్ ఈ శాఖ సీఆరో అమర్‌నాథ్ రెడ్డి, ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఐటీఈ అండ్ ఈ శాఖ ఓఎస్‌డీ ఎల్.రమాదేవి, టీ–హబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాసరావు, టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, మాత్ సీఈఓ రాహుల్ పైత్ తదితరులు కూడా పాల్గొని, రాష్ట్రంలో తొలిసారిగా జరిగే ప్రపంచస్థాయి ఏఐ సదస్సులో జరిగే ప్రధాన కార్యక్రమాలు, విశ్వవిఖ్యాత వక్తల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ "తెలంగాణ గ్లోబల్ ఏఐ సమిట్ 2024 గురించి పరిచయం చేయడానికి నేనెంతో ఉద్వేగంతో ఉన్నాను. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ ఏఐ రాజధానిగా నిలబెట్టే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నాం. సమ్మిళిత పరిష్కారాలను సృష్టించడానికి ఏఐ అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. గణనీయమైన సానుకూల సామాజిక ప్రభావాన్ని నడిపించడానికి పరిశ్రమ నాయకులు, విధానకర్తలు, ఆవిష్కర్తల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

ఈ లక్ష్యాలను సాధించేందుకు తెలంగాణ సర్వసన్నద్ధంగా ఉంది. అయితే గొప్ప శక్తితో పాటే ఎప్పుడూ గొప్ప బాధ్యత కూడా వస్తుంది. ఏఐని మనం ఉపయోగించుకుంటున్నప్పుడు, అది నిష్పాక్షికత,పారదర్శకత, జవాబుదారీతనంతో మానవాళికి సేవలందించేలా చూడాలి. సదస్సు విజయానికి అపారమైన అనుభవం ఉన్న, వెలకట్టలేని కీలక పారిశ్రామిక సంస్థ అయిన హైసియాతో మా ప్రభుత్వం సన్నిహితంగా పనిచేస్తోందని చెప్పారు.

త్వరలో ఏర్పాటుచేయబోయే నైపుణ్య విశ్వవిద్యాలయం, ప్రతిష్ఠాత్మక ఏఐ సిటీ లాంటి రాష్ట్ర కార్యక్రమాలకు ఐటీ పరిశ్రమ కూడాసహకరించాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఈ సందర్భంగా హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నాదెళ్ల మీడియాతో మాట్లాడుతూ "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భవిష్యత్తు చూపించే ప్రభావం, శక్తి, సామర్థ్యాల విషయంలో మేము ముందంజలో ఉన్నందున పరిశ్రమ ఈ ప్రభుత్వ చొరవను చాలా సమయానుకూలంగా భావిస్తోంది.

2024 ఫిబ్రవరిలో జరిగిన హైసియా వార్షిక జాతీయ శిఖరాగ్ర సమావేశంలో పరిశ్రమకు ఏఐ ప్రాధాన్యం స్పష్టంగా కనిపించింది. ఇక్కడ "కృత్రిమ మేధ భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమ, ఆర్థిక వ్యవస్థ, వ్యాపారాల భవిష్యత్తును ఎలా రూపొందిస్తుంది" అనే దానిపై చర్చలు కేంద్రీకృతమయ్యాయి.

కృత్రిమ మేధ నైపుణ్యాలతో పరిశ్రమకు సిద్ధంగా ఉన్న శ్రామిక శక్తిని సృష్టించడంపై దృష్టి సారించి, శిఖరాగ్ర సమావేశానికి మద్దతు ఇవ్వడానికి హైసియా ఎంతో నిబద్ధతతో ఉంది.

టాస్క్, టీ–హబ్, టీఎస్ఐసీ, ఇతర కీలక ప్రభుత్వ సంస్థల సహకారంతో ఏఐ/జీఎన్ఏఐలో 10,000 మందికి పైగా విద్యార్థులను నైపుణ్యాలను పెంచాలని యోచిస్తున్నాం" అని వివరించారు. సదస్సును విజయవంతం చేయడానికి హైసియా ఏ రకంగా కృషిచేస్తోందో కూడా ఆయన తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రాచరికపు పోకడలకు స్వస్తి

విజయవాడ, మహానాడు:
కోర్టుల్లో జడ్జిల తరహాలో సబ్ రిజిస్ట్రార్లు కూర్చొనే విధానానికి చెల్లు చీటి పలికేలా రిజిస్ట్రేషన్ల శాఖ కసరత్తు చేస్తోంది. ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో బ్రిటీష్ కాలపు రాచరికపు పోకడలకు స్వస్తి పలకనున్నారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల రూపు రేఖలు మార్చే అంశంపై ప్రభుత్వానికి రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ఉన్నట్టుగానే సబ్ రిజిస్ట్రార్ల సీటింగ్ ఉండేలా చర్యలు ప్రారంభించారు.



సబ్ రిజిస్ట్రార్లు కూడా సామాన్య అధికారులే అన్న భావన కలిగేలా రెవెన్యూ శాఖలో మార్పులకు బీజం పడింది. ప్రభుత్వం నుంచి ఆమోదం రాగానే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా తదనుగుణ సర్క్యులర్ జారీ చేయనున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 28, ఆగస్టు 2024

# కుట్రతోనే గల్లా రామచంద్రరావు మీద ఆరోపణలు

## ఆరోపణలపై వివరణ ఇచ్చిన స్థల యజమానులు

గుంటూరు, మహానాడు:

శ్రీ భ్రమర టౌన్ షిప్ అధినేత గల్లా రామచంద్రరావు మీద ఉద్దేశ్యపూర్వకంగానే కమ్మా వెంకట్రావు అనే వ్యక్తి అసత్య ఆరోపణలు చేసినట్లు స్థల యజమాని చల్లా రమేష్ వివరణ ఇచ్చారు. పిడుగురాళ్లకు చెందిన కమ్మా వెంకట్రావు(ఫిర్యాది) వడ్డీ



వ్యాపారి అతని వద్ద చల్లా రమేష్(స్థల యజమాని) కొంత నగదును వడ్డీ నిమిత్తం తీసుకొని దానికి హామీగా తన పొలాన్ని తాకట్టు క్రింద రిజిస్ట్రేషన్ చేశారు. అలా నాలుగు ఎకరాలు మరియు మూడు ఎకరాలు వెంకట్రావుకి తాకట్టు కింద రిజిస్ట్రేషన్ చేసిన రమేష్ చల్లా , మొదటి నాలుగు ఎకరాలు భ్రమర వారికి రిజిస్ట్రేషన్ చేసే సమయంలో అప్పటి వైసిపి ప్రభుత్వం రోడ్లు బద్దలు కొట్టించి, బెదిరించి ఒప్పందం కంటే రెట్టింపు డబ్బులు డిమాండ్ చేయడంతో కష్టమర్లకు న్యాయం చేయటం కోసం నష్టాన్ని భరిస్తూ కంపెనీ వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి వచ్చింది.

అలాగే మిగిలిన అప్పుకు చల్లా రమేష్ ప్రతి నెలా వడ్డీ చెల్లిస్తూ వస్తున్నారు. 2023లో తన మిగిలిన స్థలాన్ని శ్రీ భ్రమర టౌన్ షిప్ కు అమ్మేందుకు ఏర్పాట్లు చేసుకోగా, కుట్ర తో తనకు పది రూపాయల వడ్డీ చెల్లిస్తేనే ఆ స్థలాన్ని శ్రీ భ్రమర టౌన్ షిప్ కు రిజిస్ట్రేషన్ చేస్తానని కమ్మా వెంకట్రావు బెదిరించారని, దీని పై అప్పట్లోనే పిడుగురాళ్ళ పోలీస్ స్టేషన్‌లో మరియు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు చల్లా రమేష్ వివరణ ఇచ్చారు.

ఇప్పుడు మరలా 2024లో గల్లా రామచంద్రరావు సతీమణి గల్లా మాధవి ఎమ్మెల్యే అవ్వటంతో, అసత్య ఆరోపణలు చేసి రాజకీయంగా ఇబ్బంది పెట్టాలని చూస్తూ, రాజకీయంగా ఎదుగుతున్న గల్లా మాధవి దంపతులని బెదిరించే ఉద్దేశంతో కొంతమంది అండతో మూడు ఎకరాలకు అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారు వెంకట్రావు.

అతనికి మొదటి నుండీ ప్రభుత్వ ఆఫీసులలో పిటిషన్లు పెట్టించడం, బ్లాక్మెయిల్ చేయడం అలవాటు. అతను లిటిగెంట్ అని సమాజం మొత్తానికి బాగా తెలుసు. కానీ అమాయకుడిగా నటిస్తుంటాడు. ఈ స్థల వివాదం తనకు,కమ్మా వెంకట్రావు మధ్యేనని, గల్లా రామచంద్రరావు పాత్ర ఎక్కడా లేదని చల్లా రమేష్ తెలిపారు.



# గోషామహల్‌లో కొత్త ఉస్మానియా ఆసుపత్రి

- 32 ఎకరాల్లో భవనాల నిర్మాణానికి నిర్ణయం
- రాబోయే 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని డిజైన్లు
- 22 జిల్లాల్లో జిల్లా సమాఖ్య భవనాలకు ఎకరం చొప్పున స్థలం
- వచ్చే ఏడాదిలోపు కొత్తగా 15 నర్సింగ్ కాలేజీ భవనాలు
- స్పీడ్ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

గోషామహల్ లో ఉస్మానియా హాస్పిటల్ కొత్త భవనాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వేగవంతం చేయాలని చెప్పారు. గోషా మహల్ లోని పోలీస్ స్టేడియం, పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్సు దాదాపు 32 ఎకరాల స్థలముంది. ప్రస్తుతం పోలీస్ విభాగం అధ్వర్యంలో ఉన్న ఈ స్థలాన్ని వెంటనే వైద్య ఆరోగ్య శాఖకు బదిలీ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అక్కడే ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని చెప్పారు.



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా ఎంచుకున్న స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) ప్రణాళికలో ఉన్న వివిధ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సచివాలయంలో తొలి సమీక్ష సమావేశం నిర్వహించారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. స్పీడ్ జాబితాలో ఉన్న 19 పనుల్లో ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన నిర్మాణం, 15 కొత్త నర్సింగ్ కాలేజీలు, 28 కొత్త పారామెడికల్ కాలేజీలు, జిల్లాల్లో సమాఖ్య భవనాల నిర్మాణాలకు సంబంధించిన ప్రణాళికలను ముఖ్యమంత్రి చర్చించారు.

రాబోయే 50 ఏళ్ల అవసరాలను అంచనా వేసుకొని, కొత్త ఆసుపత్రి నిర్మాణ డిజైన్లు ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా అక్కడికి చేరుకునే కనెక్టివిటీ రోడ్లను అభివృద్ధి చేయాలని, ఆసుపత్రి చుట్టూరా నలు దిశలా రోడ్డు ఉండేలా డిజైన్ చేయాలని చెప్పారు. ఆసుపత్రికి అవసరమైన అన్ని విభాగాలతో పాటు అకడమిక్ బ్లాక్, నర్సింగ్ ఉద్యోగులకు హాస్టళ్లు కూడా నిర్మించాలని ఆదేశించారు.

కార్పొరేట్ తరహాలో వైద్య విభాగాలు, సేవలన్నీ అక్కడే అందుబాటులో ఉండాలని సూచించారు. కేవలం కాంక్రీట్ భవంతులు, బహుళ అంతస్తులు కాకుండా ఆహ్లాదకరమైన విశాలమైన ఖాళీ ప్రాంగణం ఎక్కువగా ఉండేలా డిజైన్లు ఉండాలని సూచించారు. ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి అనుభవజ్ఞులైన ఆర్కిటెక్ట్స్ లతో డిజైన్ లను తయారు చేయించాలని అన్నారు.

ఇప్పుడున్న ఉస్మానియా హాస్పిటల్ భవనాలను చారిత్రక కట్టడాలుగా పరిరక్షించే బాధ్యతను చేపడుతామని ముఖ్యమంత్రి చెప్పారు. మూసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టులో భాగంగా అక్కడున్న భవనాలను పర్యాటకులను ఆకట్టుకునే చారిత్రక భవనాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు.

గోషామహల్ స్థలాన్ని వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించినందుకు పోలీసు విభాగానికి ప్రత్నామ్నాయ స్థలం కేటాయించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పేట్ల బుర్జులో ఉన్న పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఆర్గనైజేషన్, సిటీ పోలీస్ అకాడమీ, చుట్టూ ఉన్న స్థలాన్ని క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఇప్పుడు గోషా మహల్ లో ఉన్న పోలీస్ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అక్కడికి తరలించేలా చూడాలని చెప్పారు.

రాష్ట్రంలో కొత్తగా నిర్మించే ఆసుపత్రుల పనులను వేగవంతం చేయాలని, 15 నర్సింగ్ కాలేజీ భవనాలను వచ్చే ఏడాదిలోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అందుకు వీలుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది నుంచే నర్సింగ్ కాలేజీలను ప్రారంభించాలని, తాత్కాలికంగా అద్దె భవనాల్లో వీటిని నిర్వహించే ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇప్పటికే పది జిల్లాల్లో సమాఖ్య భవనాలున్నాయని, మిగతా 22 జిల్లాల్లో కొత్త భవనాల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఒక్కో జిల్లాలో సమాఖ్య భవనాలకు ఒక ఎకరం స్థలం కేటాయించేందుకు అంగీకరించారు. ముందుగా స్థలాలను గుర్తించాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ లోని శిల్పారామం పక్కనే మహిళా శక్తి సంఘాలకు కేటాయించిన మూడు ఎకరాల స్థలాన్ని వెంటనే ఆ విభాగానికి బదిలీ చేయాలని సీఎం ఆదేశించారు.

మహిళా శక్తి సంఘాలు తయారు చేసే తమ ఉత్పత్తులతో అక్కడ ఏడాది పొడవునా వివిధ స్టాళ్లు నిర్వహించేలా భారీ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రపంచ స్థాయి అతిథులు, వివిధ రంగాల ప్రముఖులు, జాతీయ స్థాయి నేతలు ఎవరు హైదరాబాద్ కు వచ్చినా తప్పకుండా సందర్శించే స్థలంగా ఆ ప్రాంతాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. ఏడాది పొడవునా నిర్వహించే ఎగ్జిబిషన్‌లా వివిధ రకాల ఉత్పత్తులు అక్కడ అందరికీ అందుబాటులో ఉంచాలని అన్నారు.

# రిజిస్ట్రేషన్లు డబుల్..ఆదాయం ఏడింతలు

- 2014-15లో 2,746 కోట్లు.. 2023-24లో రూ.14,588 కోట్లు
- అత్యధికంగా రంగారెడ్డి జిల్లా నుంచే..అత్యల్పంగా కుమ్రుం భీమ్ ఆసిఫాబాద్
- స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ రిపోర్టు రిలీజ్

(రాజేష్)



హైదరాబాద్: రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల ఆదాయం పదేండ్లలో ఏడింతలు పెరిగింది. అదే సమయంలో రిజిస్ట్రేషన్ అవుతున్న డాక్యుమెంట్లు రెండింతలకు పైగా పెరిగాయి. 2014-15లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ.2,746 కోట్లు ఉంటే.. 2023-24కు వచ్చేసరికి రూ.14,588 కోట్లకు చేరింది. ఒక్క కరోనా ఏడాదిలో తప్ప మిగిలిన ప్రతి ఏడాది ఆదాయంలో వృద్ధి కనిపించింది.

అదే డాక్యామెంట్ల విషయానికొస్తే అప్పుడు 8.27 లక్షలు రిజిస్ట్రేషన్ కాగా.. గతేడాదికి ఆ మొత్తం 18.41 లక్షలకు చేరాయి. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ డిపార్ట్మెంట్ వార్షిక నివేదికను తాజాగా ప్రభుత్వానికి సమర్పించింది. దీని ప్రకారం పోయిన ఏడాది ఎన్నికల సంవత్సరం కావడంతో అంతకు ముందు సంవత్సరం (2022-23)తో చూస్తే అగ్రికల్చర్ డాక్యుమెంట్లు లక్ష మేర తగ్గాయి. అదే నాన్ అగ్రికల్చర్ విషయానికొస్తే పెద్దగా మార్పు లేదు.

పోయినేడు నాన్ అగ్రికల్చర్లో ఓపెన్ ప్లాట్లపై జనాలు ఎక్కువ అమ్మకాలు, కొనుగోళ్లు చేశారు. మొత్తంగా 10.50 లక్షల సేల్ డీడ్స్ జరిగితే అందులో 3.91 లక్షలు ఓపెన్ ప్లాట్లవి, 1.03 లక్షలు ఇండ్లకు, ఫ్లాట్లకు 94,884, ఇక అగ్రికల్చర్లో 4.60 లక్షల సేల్ డీడ్స్ చేసుకున్నట్లు నివేదికలో పేర్కొన్నారు.

ఎక్కువగా ఆదాయం తెచ్చిపెడుతున్న జిల్లాల్లో రంగారెడ్డి టాప్లో ఉన్నది. ఆ తరువాత మేడ్చల్ మల్కాజ్గిరి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాలు ఉన్నాయి.

రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ పరిధిలో 2023-24లో అగ్రికల్చర్, నాన్ అగ్రికల్చర్ కలిపి రూ.4798 కోట్లు వచ్చాయి. ఇక అత్యల్పంగా ఆదాయం వచ్చిన దాంట్లో రూ.13 కోట్లతో కుమ్రుం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఉన్నది. పోయిన సంవత్సరం ఒక్క హెచ్ఎండీఏ పరిధిలోనే నాన్ అగ్రికల్చర్ కింద రూ.7476 కోట్లు వచ్చింది.

ఎక్కువ ఆదాయం వస్తున్న టాప్ 30 సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్లలో ఫస్ట్ రంగారెడ్డి ఎస్ఆర్వో ఉన్నది.

ఆ తరువాత గండిపేట నిలిచింది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల ఆదాయంలో దక్షిణ భారతదేశంలో తెలంగాణ నాలుగో స్థానంలో ఉన్నది. ముందు మహారాష్ట్ర ఉండగా.. ఆ తరువాత కర్నాటక, తమిళనాడు ఉన్నాయి. తెలంగాణ కంటే తక్కువ ఆదాయం ఏపీలో వచ్చినట్లు నివేదికలో వెల్లడించారు.

# చీకటి ఒప్పందాలు రేవంత్ రెడ్డికే బాగా తెలుసు

- మాకు ఉద్యమాలు మాత్రమే తెలుసు
- తుది తీర్పులో కూడా కవిత కడిగిన ముత్యంలా వస్తుంది
- కేంద్ర మంత్రి బండి సంజయ్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పై కోర్టు ధిక్కరణ కేసు వేస్తాం
- నిజామాబాద్ ఆడపడుచు జైలు విముక్తురాలై వస్తుంటే.. అంత కక్ష ఎందుకు మహేష్ గౌడ్?
- కవిత బెయిల్ గురించి ఐదు నిమిషాల్లో స్పందించిన బండి సంజయ్ కు కర్ణాటక వాల్మీకి స్కాం కనబడట్లేదా?
- బండి సంజయ్,మహేష్ కుమార్ గౌడ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

ఢిల్లీ,మహానాడు:

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల మాజి మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కవిత బెయిల్ విషయంలో కాంగ్రెస్,బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ...సుప్రీం ధర్మాసనం కవితకు బెయిల్ ఇవ్వడం సంతోషకరమని,న్యాయం, ధర్మమే గెలిచిందన్నారు. న్యాయ వ్యవస్థపై మాకున్న నమ్మకం బలపడిందని పేర్కొన్నారు. తుది తీర్పులోనూ కవిత కడిగిన ముత్యంలా బయటకొస్తారు ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

సుప్రీంకోర్టు తీర్పుని కించ పరిచేలా టీపీసీసీ వర్కింగ్ ప్రెసి డెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారని తీవ్ర



స్థాయిలో విరుచుకుపడ్డారు. మహేష్ కుమార్ గౌడ్‌పై కోర్టు ధిక్కరణ కేసు వేస్తామని హెచ్చరించారు. చీకటి ఒప్పందాలు, మతలబులు సీఎం రేవంత్ రెడ్డికే బాగా తెలుసనీ,తాము ఉద్యమ కారులం..న్యాయబద్ధంగా పోరాడుతామని తేల్చి చెప్పారు. నిజామాబాద్ బిడ్డ విముక్తు రాలై వస్తుంటే జిల్లాకే చెందిన మహేష్ కుమార్ గౌడ్‌కు ఎందుకంత కక్ష అని ప్రశ్నించారు.

సుప్రీం తీర్పుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే వేముల దుయ్యబట్టారు. కవితకు బెయిలొస్తే 5 నిమిషాల్లో బండి సంజయ్ స్పందించారు. వాల్మీకి స్కామ్‌పై బండి సంజయ్ ఎందుకు మాట్లాడట్లేదని నిలదీశారు. వాల్మీకి స్కాం గురించి అన్ని ఆధారాలు ఉన్నా కూడా మరి బండి సంజయ్ ఎందుకు మాట్లాడం లేదని ప్రశ్నించారు.

కలిసిపోయింది కాంగ్రెస్,బీజేపీ లు మీ రెండు పార్టీలు ఒక్కటయి అందరిని మోసం చేస్తున్నారని,గతంలో మాట్లాడిన మాటలు మర్చిపోయావా బండి సంజయ్ అంటూ ఎద్దేవా చేసారు. బండి సంజయ్ చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. మహిళ అని కూడా చూడకుండా సుప్రీం కోర్టు ఇచ్చిన బెయిల్‌పై వారు మాట్లాడిన మాటలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని వేముల డిమాండ్ చేశారు.

సుప్రీంకోర్టు తీర్పుని తప్పు పట్టేలా మాట్లాడిన బండి సంజయ్, మహేష్ కుమార్ గౌడ్ పై కోర్టుని ఆశ్రయిస్తామని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.













# నన్ను ఇబ్బంది పెట్టిన వాళ్లకు వడ్డీతో సహా చెల్లిస్తా..



- జైలు నుంచి బయటకొచ్చిన తర్వాత ఎమ్మెల్సీ కవిత భావోద్వేగం

ఢిల్లీ,మహానాడు:

ఢిల్లీ లిక్కరు కేసులో ఆరునెలల నుంచి ఢిల్లీ తీహార్ జైల్లో ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చింది. ఈ సందర్భంగా ఆమెకు బీఆరెస్ ఎమ్మెల్యేలు, నాయకులు జైలు బయట ఘన స్వాగతం పలికారు. జైలు నుంచి బయటకొచ్చిన కవిత.. తన భర్త, కుమారుడిని హత్తుకున్నారు.


సోదరుడు కేటీఆర్‌ను చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఆమె భావోద్వేగానికి గురయ్యాయి. జైలునుంచి బయట కొచ్చిన కవిత తన పార్టీ కార్యకర్తలకు అభివాదం చేశారు.

ఈ సందర్భంగా కవిత ఏమన్నారంటే.. 18 ఏళ్లు నేను రాజకీయాల్లో ఉన్నాను. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. ఈ ఐదు నెలలు కుటుంబానికి దూరంగా ఉన్నాను. నన్ను ఇబ్బంది పెట్టిన వాళ్లకు వడ్డీతో సహా చెల్లిస్తాను. కేసీఆర్ బిడ్డను, మొండిదాన్ని, తప్పుచేయకున్నా జైలుకు పంపారు. అనవసరంగా నన్ను జగమొండిగా మార్చారు. పోరాటం కొత్త కాదు.

18 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసాను. బీఆరెస్ పార్టీకి, కేసిఆర్‌కి, నాకు, నా కుటుంబానికి అండగా ఉన్నందుకు కృతజ్ఞతలు.







జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 28, ఆగస్టు 2024





# ఏలూరులో వైసీపీకి భారీ షాక్!

- టీడీపీలోకి మేయర్ దంపతులు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:**
ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేందుకు పలువురు వైసీపీ నేతలు ఆసక్తి చూపిస్తున్నారు. ఇందులో భాగంగా ఏలూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ(చంటి) నేతృత్వంలో ఏలూరు కార్పొరేషన్ మేయర్ షేక్ నూర్జహాన్, ఆమె భర్త ఎస్.ఎమ్.ఆర్ పెదబాబు టీడీపీలో చేరారు. వీరితో పాటు ఈయూడీఏ మాజీ చైర్మన్, ప్రస్తుత వైసీపీ పట్టణ అధ్యక్షుడు బి.శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచం మైబాబుతో పాటు పలువురు వైసీపీ నేతలు విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరిందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఓటమి నుంచి వైసీపీ గుణపాఠం నేర్చుకోలేదని, ప్రజా ప్రభుత్వంపై నిత్యం దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు.



# ఎవరినీ ఉపేక్షించేది లేదు

- తనిఖీలు ముమ్మరం చేయాలి
- పట్టుబడితే చర్యలు కఠినంగా ఉండాలి
- పెట్రోలు బంక్‌లతో పాటు వేయింగ్ మిషన్‌లలో జరుగుతున్న మోసాలపై నిఘా పెంచాలి
- తూనికలు కొలతల శాఖాపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- జిల్లాల వారిగా సమీక్షలు నిర్వహించాలి
- ఉద్యోగ ఖాళీల భర్తీకి చర్యలు
- శాఖాపరమైన సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సచివాలయంలో తూనికలు కొలతల శాఖా సమీక్ష సమావేశం
- హాజరైన నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, మహానాడు:**
తూనికలు కొలతలలో అవక తవకలకు పాల్పడితే ఎంత మాత్రం ఉపేక్షించేది లేదని రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఈ.ఓ.డి.బి (ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్)చట్టం పేరుతో వినియోగదారుల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

మంగళవారం మధ్యాహ్నం బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన తూనికలు కొలతల శాఖా సమీక్ష సమావేశం నిర్వహించారు. పౌరసరఫరాల శాఖా మరియు తూనికలు కొలతల శాఖా ముఖ్య కార్యదర్శి డి.యస్.చౌహన్, తూనికలు కొలతల శాఖా సహాయ కార్యదర్శి ప్రియాంక,అసిస్టెంట్ కంట్రోలర్ రాజేశ్వర్ లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అసిస్టెంట్ కమిషనర్లు ఇందులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తూనికలు కొలతల శాఖపై వినియోగదారులలో చైతన్యం పెంపొందించాడంతో పాటు ప్రజలు మోసపోకుండాఉండేలా తరచు తనిఖీలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. పెట్రోల్ బంక్ లతో పాటు వేయింగ్ మిషన్ లపై నిఘా పెంచాలని ఆయన సూచించారు. తద్వారా ప్రజలను మోసాల బారిన పడకుండా చూడొచ్చన్నారు.

జిల్లాల వారీగా తరచు సమీక్షలు నిర్వహించాలని ఆయన చెప్పారు.తూనికలు కొలతల శాఖాలో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు.అదే సమయంలో శాఖా పరంగా సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.




# 2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ

- నీతి ఆయోగ్ ప్రతినిధులతో సీఎం

**విజయవాడ,మహానాడు:**
2047 నాటికి ఏపీని 2 ట్రిలియన్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని సీఎం చంద్రబాబు నీతి ఆయోగ్‌కు స్పష్టం చేశారు. నీతి ఆయోగ్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. వికసిత ఏపీ-2047 డాక్యుమెంట్ రూపకల్పనపై చర్చించారు.
2047 నాటికి రాష్ట్రాన్ని 2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అందుకోసమే ఏపీ విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. నీతి ఆయోగ్ ప్రతినిధులతో సమావేశమైన సీఎం వికసిత్ ఏపీ - 2047 డాక్యుమెంట్ రూపకల్పనపై చర్చించారు.

జిల్లాల వారీగా విజన్ డాక్యుమెంట్లు సిద్ధం : నీతి ఆయోగ్ ప్రతినిధులతో చంద్రబాబు సచివాలయంలో భేటీ అయ్యారు. వికసిత్ భారత్, వికసిత్ ఏపీపై చర్చించారు. విజన్ - 2047 డాక్యుమెంట్ రూపకల్పనపై నీతి ఆయోగ్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు. 12 అంశాలతో వికసిత్ ఏపీ డాక్యుమెంట్ రూపకల్పనపై వివరించారు.
2047 నాటికి ఏపీని 2 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని నీతి ఆయోగ్ ప్రతినిధులకు సీఎం స్పష్టం చేశారు. అందుకోసమే ఏపీ విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే ఐదేళ్లకు జిల్లాల వారీగా విజన్ డాక్యుమెంట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి : రాష్ట్రాన్ని ఆహారశుద్ధి పరిశ్రమల కేంద్రంగా రూపొందించే అంశంపై ప్రణాళికలను సీఎం చంద్రబాబు నీతి ఆయోగ్ ప్రతినిధులకు వివరించారు. విద్యతో పాటు పారిశ్రామికంగా యువతలో నైపుణ్యం పెంచేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. దేశ తూర్పు తీర ప్రాంతానికి లాజిస్టిక్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దనున్నట్లు సీఎం వెల్లడించారు.

పరిశ్రమలు, పునరుత్పాదక విద్యుదుత్పత్తి కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. ఏపీని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేలా కార్యాచరణ రూపొందించనున్నట్లు సీఎం నీతి ఆయోగ్ ప్రతినిధులకు తెలిపారు. ఏపీలోని వివిధ నగరాలను గ్రోత్ సెంటర్లుగా మార్చేలా ప్రణాళిక తయారుచేస్తున్నట్లు వివరించారు. అందరికీ అత్యాధునిక వైద్యం కల్పించేలా చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

పర్యావరణ అనుకూల అభివృద్ధిపై దృష్టి పెట్టేలా రూపొందించిన ప్రణాళికలను నీతి ఆయోగ్ ప్రతినిధులకు సీఎం చంద్రబాబు వివరించారు. డిజిటల్ గవర్నెన్స్, ఆర్థికాభివృద్ధికి ఏపీని ఓ నమూనాగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టనున్నట్లు సీఎం తెలిపారు.

# అల్లు అర్జున్ తానేదో పుడింగిలాగా ఫీలవుతున్నాడు

(మొదటిపేజీ తరువాయి..)

అల్లు అర్జున్ చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. కేవలం హీరో చిరంజీవి వల్లే అల్లు అర్జున్ ను మెగా అభిమానులు హీరోగా గుర్తించారు. అల్లు అర్జున్ తానేదో పుడింగి లాగా ఫీల్ అయి. ఇష్టం అయితే వస్తా.. లేదంటే లేదు అంటే.. ఇక్కడా బతిమాలాడే వాళ్లు ఎవరూ లేరు. ఆయనకు అంత సినిమా లేదు. అర్జున్ అభిమానులంతా చిరు అభిమానులే.
అల్లు అర్జున్ ప్రచారానికి వస్తే ఎంత.. రాకపోతే ఎంత? జనసేన పోటీ చేసిన 21 స్థానాల్లోనూ గెలిచింది. అల్లు అర్జున్ ప్రచారానికి వెళ్లిన ఒక్క చోట కూడా గెలవలేదు. తండ్రి అల్లు అరవింద్ ఎంపీగా నిలబడితే గెలిపించలేని అల్లు అర్జున్ ఇప్పుడు ఇతరులపై విమర్శలు చేయడం ఏంటి?

# సీజనల్ వ్యాధులు, విష జ్వరాలపై నిపుణుల కమిటీ ఏర్పాటు

- డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాతో ఏ ఒక్కరూ ప్రాణాల్ని కోల్పోకూడదు
- వైద్యారోగ్య, మునిసిపల్, పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలి
- సమర్థవంతమైన పర్యవేక్షణా వ్యవస్థను ఏర్పాటు చేయాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు కీలకపాత్ర పోషించాలి
- కలెక్టర్లు వారానికోసారి సమీక్షించాలి
- వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం
- సీజనల్ వ్యాధులపై లోతుగా సమీక్షించిన మంత్రి





**అమరావతి,మహానాడు:**
సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా మరియు వ్యాధుల పటిష్ట నియంత్రణకు సంబంధిత శాఖలు చేపట్టాల్సిన చర్యల్ని సూచించడానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.

ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ ఛైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో పంచాయతీరాజ్ కమీషనర్, మునిసిపల్ శాఖ కమీషనర్, ఐటిడిఎ పాడేరు పీఓ, మైక్రోబయాలజిస్ట్, గ్యాస్ట్రోఎంటిరాలజిస్ట్, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ ఎక్స్పర్ట్, మరో ఇద్దరు వైద్య నిపుణులు సభ్యులుగా ఉంటారు. ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. వెలగపూడిలోని ఏపీ సచివాలయం ఐదో బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నాడు సీజనల్ వ్యాధులపై మంత్రి సత్యకుమార్ యాదవ్ లోతుగా సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియాతో రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదన్నారు. జిల్లా కలెక్టర్లు వారానికోసారి జ్వరాలు, సీజనల్ వ్యాధులపై సమీక్షించాలన్నారు. మునిసిపల్, పంచాయతీరాజ్ అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. కేసుల్ని గుర్తించడం, రిఫర్ చెయ్యడం, చికిత్స అందించడం, తరచూ విజిట్ చేయడం, అన్‌లైన్ రిపోర్టింగ్ చేయడం వంటి పనుల్ని నిపుణుల కమిటీ చేపడుతుందన్నారు.

విషజ్వరాలు, సీజనల్ వ్యాధులపై సమర్థవంతమైన పర్య వేక్షణా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వ్యాధులు ప్రబలిన వెంటనే అప్రమత్తంగా ఉండాలన్నారు. సమర్థవంతమైన పర్య వేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలు ప్రారంభమైన నాటి నుండి సీజనల్ వ్యాధులు ప్రబలే రెండు మూడు నెలల పాటు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఇటీవల తాను పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించి నప్పుడు వార్డుల్లో జ్వర పీడితులుండడం గమనించాన్నారు. విజ జ్వరాల్ని కట్టడి చేయాలన్నారు. కేసులు వచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ల దృష్టికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు తీసుకెళ్లాల న్నారు. గుర్తించలేని జ్వరాలొస్తున్నట్లు మీడియా ద్వారా తెలుస్తోందని, ఏం చేయగలిగితే వీటిని నియంత్రించగలమన్న దానిపై దృష్టి సారించాలన్నారు. అన్ని సబ్ సంటర్లు, పీహెచ్సీలు, యూపీహెచ్సీల పరిధిలో ప్రబలిన జ్వరాల్ని ప్రతిరోజూ రిపోర్టు చెయ్యాలన్నారు.

కింది స్థాయి సిబ్బంది కేసుల్ని గుర్తించిన వెంటనే పరీక్ష చేసి ల్యాబ్ లకు పంపించాలన్నారు. పారిశుధ్యం, ఇళ్లల్లో ఫాగింగ్ వంటి విషయాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల సహాయాన్ని తీసుకుంటే ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రస్తుత అనుభవాల్ని దృష్టిలో ఉంచుకుని వచ్చే ఏడాదికి మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. పలుమార్లు సమీక్షించినా పెద్దగా పురోగతి కనిపించ లేదని మంత్రి ఈ సందర్భంగా అసంతృప్తిని వ్యక్తం చేశారు.

వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సిఎస్ ఎం.టి.కృష్ణబాబు, సెక్రటరీ డాక్టర్ మంజుల, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.సుబ్రహ్మణ్యేస్వరి సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.




## అన్న క్యాంటీన్లకు విశ్రాంత అధ్యాపకురాలు తులసమ్మ

# రూ.5 లక్షల విరాళం

**అమరావతి,మహానాడు:** అన్న క్యాంటీన్లకు గుంటూరు నగరానికి చెందిన విశ్రాంత అధ్యాపకురాలు మేకా తులసమ్మ రూ.5లక్షలు విరాళమిచ్చారు. గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకురాలిగా సుదీర్ఘంగా సేవలందించి ఆమె ఉద్యోగ విరమణ చేశారు.

మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి చెక్కు అందజేశారు. అన్న క్యాంటీన్ కు విరాళం ఇచ్చిన ఆమెను సీఎం చంద్రబాబు అభినందించారు. ఆమె స్ఫూర్తిని కొనియాడారు.



## హార్సిలీ హిల్స్‌పై

# 7 స్టార్ హొటల్

**మదనపల్లె,మహానాడు:** ప్రముఖ పర్యాటక కేంద్రమైన బి కొత్తకోట మండలం, హార్సిలీహిల్స్‌లో 7స్టార్ హొటల్ నిర్మాణం పనులు చేపట్టడానికి అధికారులు కసరత్తు ప్రారంభించారు. మంగళవారం ఉదయం అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఒబెరాయ్ కంపెనీ ప్రతినిధులు పలువురు హార్సిలీహిల్స్‌లో కట్టబోయే 7స్టార్ హొటల్ నిర్మాణానికి అనువైనస్థలాన్ని ఎంపిక చేయడానికి స్థలపరిశీలన చేపట్టారు. కొండపైన 20 ఎకరాల విస్తీర్ణంలో బొబ్బర హొటల్ నిర్మాణం చేస్తామని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 28, ఆగస్టు 2024



## అభిమాని ఈశ్వరయ్య కుటుంబాన్ని
# సత్కరించిన మెగాస్టార్

ఆగస్ట్ 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య అనే అభిమాని తిరుపతి నుంచి తిరుమల కొండ వరకు పొర్లు దండాలు పెట్టుకుంటూ వెళ్లి తన అభిమానాన్ని చాటుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ విషయం తెలియగానే చిరంజీవి, ఈశ్వరయ్య, ఆయన కుటుంబ సభ్యులను హైదరాబాద్‌లోని తన ఇంటికి ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. వారిక కుటుంబానికి పట్టు బట్టలు పెట్టి సత్కరించటం విశేషం. ఈ సందర్భంగా ఈశ్వరయ్య కుటుంబానికి అండగా ఉంటానని మెగాస్టార్ హామీనిచ్చారు. సోమవారం రోజున చిరంజీవి అయ్యప్ప మాలను ధరించారు. ప్రతీ ఏడాది అయ్యప్ప మాలను ధరించే ఆయన ఈ ఏడాది కూడా మాలను ధరించారు.

మాలధారణలోనూ ఈశ్వరయ్య కుటుంబంతో చిరంజీవి కలిసి మాట్లాడారు. సాధారణంగా చిరంజీవి తన హార్డ్ కోర్ అభిమానులకు ఎప్పుడూ అండగా నిలుస్తుంటారు. చాలా సందర్భాల్లో ఇది నిరూపణ అయ్యింది. ఇప్పుడు ఈశ్వరయ్య గురించి తెలియగానే మరోసారి మెగాస్టార్ ఆయన్ని ప్రత్యేకంగా కలుసుకున్నారు.

# సెప్టెంబర్ 13న ‘మత్తు వదలారా 2’



అందరి ప్రసంశలు అందుకొని ‘మత్తు వదలరా’ మూవీ సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు, అదే క్రియేటివ్ టీమ్ ‘మత్తు వదలారా 2’ సీక్వెల్‌తో వస్తున్నారు. శ్రీ సింహ కోడూరి అతని లీడ్ రోల్ లో నటిస్తున్నారు, సత్య అతని స్నేహితుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సీక్వెల్ అనౌన్స్ మెంట్ శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రెండు పోస్టర్ల ద్వారా వింసికల్ యూనివర్స్ ని పరిచయం చేసింది.

ఫస్ట్-లుక్ పోస్టర్‌లో శ్రీ సింహ, సత్య డైనమిక్ పోజులలో, వారి ప్రత్యర్థులపై గన్స్ ని ఫైర్ చేశారు. బ్యాక్‌గ్రౌండ్‌లో ఒక బిల్డింగ్ పై %ఎ.జు% టీం(హై ఎమర్జెన్సీ టీమ్) అని రాసుంది. ఈ సీక్వెల్ దాని ప్రీక్వెల్ కంటే మరింత ఎక్సయిటింగ్ గా ఉంటుందని పోస్టర్ సూచిస్తుంది. సీక్వెల్‌లో క్రైమ్ ఎలిమెంట్‌లను సూచించే మరో పోస్టర్‌ను కూడా మేకర్స్ విడుదల చేశారు. పార్ట్ 1 లో డెలివరీ ఏజెంట్లు బాబు (శ్రీసింహ), యేసు (సత్య) ఈసారి స్పెషల్ ఏజెంట్లు గా కనిపిస్తున్నారు. ఈ స్పెషల్ ఏజెంట్లు స్పెషల్ టాస్కలు, ట్విస్టలు, ఎంటర్ టైన్మెంట్ ని ప్రామిస్ చేస్తున్నారు.

# కోలీవుడ్‌కి శ్రీలీల



రాఘవేంద్రరావు దర్శకత్వంలో పెళ్లి సందడి చిత్రంతో శ్రీ లీల తెలుగు సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. రవితేజ ధమాకా చిత్రంతో మంచి సక్సెస్ తన ఖాతాలో వేసుకొని ఆ తర్వాత వరుస సినిమాలతో బిజీ అయిపోయింది ఈ బ్యూటీ. ఒక సంవత్సరం పాటు ఏ సినిమాలో చూసినా శ్రీ లీలే కనిపించింది. అయితే ఆ తర్వాత ఒక్క సినిమా కూడా చేయకుండా ఆ సైలెంట్ గా ఉంది. ఈ ముద్దుగుమ్మ తెరపై కనిపించి ఎనిమిది నెలలు గడుస్తున్న ఎప్పటికప్పుడు వార్తల్లో వైరల్ అవుతూనే ఉంటుంది. అమ్మడి డాన్సులు, హైపర్ యాక్టివిటీ ఆడియన్స్‌ని ఫిదా చేశాయి. యూత్ లో శ్రీలీలకు ప్రత్యేకమైన గుర్తింపు రావడంతో కుర్ర హీరోల దగ్గర నుంచి ఏజ్ బార్ హీరోల వరకు ఆమెతో సినిమాలు చేయడానికి రెడీ అయిపోయారు. వరుస క్రేజీ ఆఫర్లతో శ్రీ లీల సినిమాలు చేయడంతో ఆమెకు మించిన లక్కీ హీరోయిన్ లేదు అన్న భావన కలిగింది. కానీ పాపం అక్కడే ఈ బ్యూటీ లక్ పూర్తిగా అడ్డం తిరిగింది. ఆమె వరుసగా నటించిన చిత్రాలలో భగవంత్ కేసరి బాక్సాఫీస్‌ను షేక్ చేసిన క్రెడిట్ మొత్తం బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. ఇక మిగిలిన సినిమాలు వరుసగా పోయాయి. గంపెడు ఆశలతో మహేష్ బాబుతో చేసిన గుంటూరు కారం చిత్రం కూడా చప్పబడిపోయింది. దీంతో ఒక వర్గం శ్రీ లీలపై పెద్ద ఎత్తున విమర్శలు కూడా చేశారు. శ్రీ లీల ఖాతాలో ఉన్న పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంపై ఆమె ఆశలన్నీ పెట్టుకుని ఉంది. అయితే వస్తుందో రాదో కూడా తెలియని ఈ చిత్రం ఎంతవరకు ఆమెకు సక్సెస్ అందిస్తుందో తెలియదు. పైగా ఈ మూవీ డైరెక్టర్ హరీష్ శంకర్ తాజాగా ఎటువంటి కాంట్రవర్సీలో ఇరుక్కున్నారో అందరికీ తెలుసు. ఈ నేపథ్యంలో ఈ బ్యూటీ పక్క భాషలలో సెటిల్ అవ్వడానికి ట్రై చేస్తోంది. కోలీవుడ్ వైపు వెళ్లడానికి శ్రీ లీల రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అమ్మడికి అక్కడ నుంచి కొన్ని ఆఫర్స్ కూడా వచ్చాయట. ఎన్ని ఆఫర్స్ వచ్చినా ఆచితూచి మరి ఓ బంపర్ ఆఫర్‌ను శ్రీ లీల తన ఖాతాలో వేసుకుంది. ఆకాశం నీ హద్దురా అనే మూవీతో మూవీ లవర్స్‌ను మెస్మరైజ్ చేసిన సుధా కొంగర దర్శకత్వంలో శ్రీలీల సినిమా చేయబోతోంది అని టాక్. ఇక ఈ మూవీలో శ్రీ లీల హీరో శివ శివకార్తికేయన్‌తో జతకట్టనుంది.

## ‘సరిపోదా శనివారం’లో అడ్రినలిన్ పంపింగ్ మూమెంట్స్
# అదిరిపోతాయి. : నేచురల్ స్టార్ నాని



నేచురల్ స్టార్ నాని, క్రియేటివ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ ‘సరిపోదా శనివారం’. ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో ఎస్.జె. సూర్య పవర్ ఫుల్ రోల్ ప్లే చేస్తున్నారు. ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మిస్తున్నారు. ఈ అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్-అడ్వెంచర్ ఇప్పటికే ప్రతి ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఆగస్ట్ 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నేచురల్ స్టార్ నాని విలేకరుల సమావేశంలో ‘సరిపోదా శనివారం’ విశేషాలని పంచుకున్నారు.

**మీరు సినిమాకి ఎంత ఎఫెర్ట్ పెడతారో.. ప్రమోషన్స్‌కి కూడా అంతే ఎఫెర్ట్ పెడుతుంటారు. దాదాపు నెల రోజులు కేటాయిస్తుంటారు కదా?**

పెట్టాలని అర్ధమైయిందండి. ఇంతకుముందు నాకు కూడా ఆ థాట్ లేదు. కంటెంట్ సినిమాని చూసుకుంటుందనే ఫీలింగ్ వుండేది. నిజంగానే కంటెంట్ సినిమాని చూసుకుంటుంది. అయితే అది రిలీజ్ అయిన తర్వాత. రిలీజ్ కి ముందు పాజిటివిటీ, అందరికి రీచ్ చేయడం మన బాధ్యత. రెగ్యులర్ గా సినిమాని ఫాలోఅయ్యేవారికి సినిమా గురించి ఆటోమేటిక్‌గా తెలుస్తుంది. అలాకాకుండా రెగ్యులర్‌గా ఫాలోకాని వారు, పనుల్లో బిజీగా వున్నవారి దగ్గరకి మన సినిమా ఇన్ఫర్మేషన్, ఐడియా తీసుకువెళ్ళాలంటే అగ్రెసివ్‌గా ప్రమోషన్స్ చేయాలి. ఆసక్తిని కలిగించాలి. సినిమా చుడాలనే థాట్‌ని ట్రిగ్గర్ చేయడం చాలా పెద్ద పని.

**‘సరిపోదా శనివారం’లో మీకు ఎక్సయిట్ చేసిన పాయింట్ ఏమిటి?**

ట్రైలర్‌లో ఏదైతే చూపించామో అది నాకు బాగా ఎక్సయిట్ చేసింది. దాని నెరేటివ్ ఎలా ఉంటుందనే మీరు సినిమాలో చూడాలి. ఐడియాని ట్రైలర్‌లో చెప్పాం. ఆ ఐడియాని ఎలా ఎగ్జిక్యూటివ్ చేశామనేది తెలియాలంటే సినిమా చూడాలి.

**‘సరిపోదా శనివారం’లో మీకు ఛాలెజింగ్‌గా అనిపించిన పార్ట్ ఏమిటి ?**

ఛాలెజింగ్ అంటూ ఏమీ లేదు. చాలా రిఫ్రెషింగ్ గా అనిపించింది. జనరల్‌గా నా సినిమాలన్నిటిలో తెలియని ఒక బరువుని మోస్తుంటాను. అది ఈసారి ఎస్జే సూర్య గారిమీద, వివేక్ మీద వుంది. నేను కొంచెం బ్యాక్ సీట్ తీసుకున్నాను. పెర్ఫార్మెన్స్ పరంగా ఎస్జే సూర్య, ప్రియంక, మురళీశర్మ.. ఇలా అందరిపై భారం వుంది.

**ఎస్.జె. సూర్యతో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

ఎస్.జె. సూర్య గారితో కలసి పెర్ఫార్మ్ చేయడం చాలా ఎంజాయ్ చేశాను. ఆయనకి చాలా అండర్ స్టాండింగ్ వుంటుంది. పెర్ఫార్మెన్స్‌లో ఆయన నుంచి ఒక కొత్త పర్‌ఫెక్టివ్‌ని నేర్చుకోవచ్చు. ఆ రోల్‌కి ఆయన తప్పితే మరో చాయిస్ లేదు. డబ్బింగ్ దాదాపు ఏడు రోజులు చెప్పారు. అద్భుతంగా వచ్చింది. తన డబ్బింగ్ కోసం మరో రెండు సార్లు సినిమా చూస్తారు. సరిపోదా శనివారం చాలా మంచి కథ. అడ్రినలిన్ పంపింగ్ మూమెంట్స్ వుంటాయి. కథ ప్రకారం ఆ అడ్రినలిన్ పంపింగ్ వందశాతానికి తీసుకెళ్ళాం. సినిమా చాలా ఆర్గానిక్‌గా కుదిరింది. థియేటర్స్ లో ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

# ‘భలే ఉన్నాడే’ బ్యూటీఫుల్ ఎంటర్‌టైనర్
## - హీరో రాజ్ తరుణ్


యంగ్ హీరో రాజ్ తరుణ్ అప్ కమింగ్ మూవీ ‘భలే ఉన్నాడే’. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, ట్రైలర్, సాంగ్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. వినాయక చవితి సందర్భంగా సెప్టెంబర్ 7న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నేను వర్క్ చేసిన డైరెక్టర్స్ లో శివసాయి వన్ అఫ్ ది బెస్ట్ డైరెక్టర్. తన కన్విక్షన్, సినిమాని చేసే విధానం అద్భుతంగా వుంది. నాకు డైరెక్టర్ అవ్వాలని వుందని ఎప్పుడూ చెబుతుంటాను. ఆయన డైరెక్ట్ చేసిన విధానం చూసిన తర్వాత నేను ఇంకా నేర్చుకోవాల్సింది చాలా వుందని అర్థమైంది. కిరణ్ గారు చాలా సపోర్ట్ చేశారు. డైరెక్టర్ విజన్ కి తగ్గట్టు ప్రతిది సమకూర్చారు. మనీషా చక్కగా పెర్ఫార్మ్ చేసింది. తెలుగు నేర్చుకొని డబ్బింగ్ చెప్పింది. శేఖర్ చంద్రతో ఇది నా మూడో సినిమా. బ్యూటీఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. మారుతి గారితో ఎప్పటినుంచో సినిమా చేయాలని వుండేది. ఈ సినిమాతో కుదిరినందుకు చాలా హ్యాపీగా వుంది. సెప్టెంబర్ 7న సినిమా థియేటర్స్ లో రిలీజౌతుంది. ఇది ప్రోపర్



ఫ్యామిలీ ఎంటర్ టైనర్. ఫ్యామిలీ అంతా కలసి చూసేలా తీశాం. బ్యూటీఫుల్ ఎంటర్ టైనర్, చాలామంచి ఎమోషన్స్ వుంటాయి. తప్పకుండా థియేటర్స్‌లో సినిమా చూడండి’ అన్నారు.

# ‘మా నాన్న సూపర్ హీరో’ దసరాకి రిలీజ్

నవ దళపతి సుధీర్ బాబు యూనిక్ ఎమోషనల్ సాగా ‘మా నాన్న సూపర్‌హీరో’తో అలరించడానికి సిద్ధమౌతున్నారు. లూజర్ సిరీస్ ఫేమ్ అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై, కామ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది.



మేకర్స్ మూవీ విడుదలకు సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. దసరా పండుగ సందర్భంగా మా నాన్న సూపర్‌హీరో విడుదల కానుంది. సినిమాల విడుదలకు బెస్ట్ సీజన్లలో దసరా ఒకటి. ఫ్యామిలీస్ ని ఎక్కువగా ఎట్రాక్ట్ చేసే కంటెంట్ వున్న ‘మా నాన్న సూపర్ హీరో’ రిలీజ్ కి దసరా పర్ఫెక్ట్ టైమ్. ఎగ్జాక్ట్ రిలీజ్ డేట్‌ని త్వరలోనే రివిల్ చేయనున్నారు. ‘మా నాన్న సూపర్‌హీరో’ మూవీ ప్రేమ, అనుబంధంకు నిజమైన అర్థాన్ని తెలుసుకుంటూ సోల్ ని కదిలించే జర్నీని ప్రారంభించిన ఫాదర్ అండ్ సన్ డ్రామా.

# సెప్టెంబర్ 12న “శ్రీ వీర ప్రతాప 1940”



ఆదిత్య క్రియేషన్స్ బ్యానర్ పై రాజా రవీందర్, చరిష్మా, సీత, వీటి రాజు, సుబ్బారావు, జబర్దస్త్ రాజమౌళి తదితరులు ముఖ్య పాత్రల్లో నటించిన సినిమా శ్రీ వీర ప్రతాప 1940. లయన్ డాక్టర్ ఎస్.వి.పి.కె.హెచ్.జి కృష్ణంరాజు నిర్మించిన ఈ సినిమాకు డాక్టర్ వేల్పుల నాగేశ్వర రావు దర్శకత్వం వహించారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. 1940లో రాజుల కాలంలో జరిగిన ఒక చారిత్రాత్మక కథ కథనాలతో ఈ సినిమా రోపొందించబడింది. కామెడీ, సస్పెన్స్ తో కూడిన ఈ సినిమా అందరికి నచ్చేలా ఉంటుంది. భాను ప్రసాద్ సోయం ఈ సినిమాకు సంగీతం అందించారు. మోహన్ గుంటూ సినిమాటోగ్రఫీ తో పాటు ఎడిటర్ గా వ్యవహరించారు. బళ్లారి జయప్రద, మణి మహేశ్వర్, దైద పద్మరెడ్డి, వినుకొండ నాగేశ్వరరావు, బాలవర్ది రాజు ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో కనిపించబోతున్నారు. శైలిష్ ఆనంద్ ఈ సినిమాకు డాన్స్ కంపోజ్ చేసారు. ఐటమ్ సాంగ్ ను సుస్మిత, విక్రమ్ కంపోజ్ చేశారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144